TIMES OF VARTHA (02-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/2/2025 6:53 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ ఆదివారం, 17 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 204 పేజీలు 08 వెల : 6/-


## మామునూరు ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం చేయండి

**సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు పనుల్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. కొచ్చి విమానాశ్రయం తరహాలో సౌకర్యాలు, నమూనా ఉండాలని సూచించారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన మామునూరు ఎయిర్‌పోర్టుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రులు దనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎంపీలు కావ్య, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అలీసాగర్ రిజర్వాయర్‌లో నీటికి కొదువలేకుండా చూడాలి..



3లో..



## ప్రపంచశక్తిగా భారత్

**ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ: తన నిర్వహణ నైపుణ్యాన్ని చాటుకుందని తెలిపారు. భారత్ రోజుకో రికార్డును సృష్టిస్తోందని, భారతదేశ నిర్వహణ నైపుణ్యాన్ని, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. శనివారం ఢిల్లీలో నిర్వహించిన ఎన్‌ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధాని మాట్లాడుతూ.. భారత్ గురించి ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని అన్నారు. ఫిబ్రవరి 26న ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహాకుంభ్-2025 గురించి మోడీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ.. ఒక టెంపరరీ సిటీలో నదీతీరాల వెంబడి కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడం.. యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని చెప్పారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోడీ వివరిస్తూ.. ఏఐ సదస్సులో భారతదేశం కో-హాస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు. తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందన్నారు. ఏఐ, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ల ద్వారా టెక్నాలజీ, ఇన్నోవేషన్, గ్లోబల్ డిప్లొమసీలో ఎదుగుతున్న శక్తిగా భారత్ కీలకపాత్ర పోషించనుందని స్పష్టంచేశారు. భారతదేశం సెమికండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ లాంటి వాటితో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా కూడా మరిందని ప్రధాని చెప్పారు. భారతదేశం పాటించే యోగా, ధ్యానం లాంటివి విదేశీయులు ఆచరిస్తున్నారని, మన సూపర్‌ఫుడ్ మఖానా, మిల్లెట్, ఆయుష్ ఉత్పత్తులు విరివిగా వాడుతున్నారని తెలిపారు.

### ఖనిజ అక్రమ

# తవ్వకాలపై ఉక్కుపాదం

**ప్రభుత్వ పనులకు టీజీ ఎండీసీ నుంచే ఇసుక సరఫరా**

- గనుల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలి
- నగరానికి మూడువైపులా స్టాక్ పాయింట్లు
- పెండింగ్‌లో ఉన్న ఖనిజాల బ్లాక్‌ల వేలానికి సత్వరమే టెండర్లు
- గనులశాఖపై సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోవాలని, ప్రభు త్వ ఆదాయాన్ని పెంచాలని సిఎం సూచించా రు. గనుల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. నెల రోజులు గా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణా కు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సిఎంకు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్‌లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టిజిఎండిసి నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టిజిఎండిసి ద్వారానే సరఫరా చేయాలని సిఎం ఆదేశించారు.

**నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు**

సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌తో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీ లకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సిఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సిఎం ఆదేశించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టిజిఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కె.శశాంక, గనుల శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నీళ్లు పాతాళానికి..

## నిధులు ఢిల్లీకి నియామకాలు గాలికి

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ విసుర్లు
- అధికారంలోకి వచ్చాక ఆరువేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు
- కెసిఆర్ హయాంలోనే ఆ మూడు నినాదాలకు న్యాయం చేశాం
- మైక్‌లో చెప్పడానికి రేవంత్ చేసిన మంచి పని ఏముంది?
- చెడు చెప్పుకుంటూ పోతే చెవుల్లోంచి రక్తాలు కారతాయని వ్యాఖ్యలు'

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



అసెంబ్లీ ఎ న్నికల సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉ ద్యోగాలు ఇస్తామని చెప్పారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు దాటినా ఆరువేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించా రు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కే టీఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో నీళ్లు పాతాళానికి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాలికి పోయాయాని ఎ ద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం సమయం లో నీళ్లు, నిధులు, నియామకాల గురించి మా ట్లాడుకున్నామని, వాటి సాధన కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికి నీళ్లు తెచ్చుకున్నామ ని, సాగునీటిని ఇచ్చి వ్యవసాయ విస్తరణ పెం చడం

మిగతా 8లో..

### ఎనిమిది మంది

## ఆనవాళ్లు గుర్తింపు..!

- మట్టి దిబ్బ కింద నలుగురు..
- టన్నెల్ బోరింగ్ మిషన్ కింద మరో నలుగురు!
- జీపీఆర్ పరికరం సహాయంతో ఐదు లోకేషన్లలో మెత్తటి వస్తువులు
- అధికారికంగా ప్రకటించని ప్రభుత్వం
- ఆనవాళ్లు కనిపించిన చోట తవ్వకాలు : మంత్రి జూపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో 5-8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు ఉన్నట్టు స్కానింగ్‌లో కన్పించాయని, మరో నలుగురు టీబీఎం మిషన్ సమీపంలో ఉండే అవకాశం ఉందని మంత్రి జూపల్లి అన్నారు. మిషన్‌ను కట్ చేసి తునకలు బయటకు పంపుతున్నామని తెలిపారు. ఇది పూర్తయితే మిగతా నలుగురి ఆచూకీ లభించే అవకాశాలున్నాయన్నారు. సోమవారం వరకు మిగతా వారిని తీసుకురావడం జరుగుతుందన్నారు. లేకపోతే మరికొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. పేరుకుపోయిన మట్టిని తవ్వి బయటకు పంపుతున్నామని, లోపల ఎంత ప్రమాదకరంగా ఉంటుందో అక్కడికి వెళ్తే తెలుస్తుందని అన్నారు. కాళేశ్వరంలో 200 కిలోమీటర్ల సొరంగం తవ్వామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అంటున్నారు.. మరి పదేండ్లలో ఎస్ఎల్‌బీసీలో 20 కిలోమీటర్ల టన్నెల్ ఎందుకు తవ్వలేదని ప్రశ్నించారు. గత పదేండ్లలోనే దీన్ని పూర్తి చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదేమో అని అన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్మిక కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిందిపోయి ప్రతిపక్షాలు మరింత దిగజారుడుగా మాట్లాడటం భావ్యం కాదన్నారు. కార్మికులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని చెప్పడం సరికాదన్నారు. మూడు షిఫ్టులలో 300 మందికి పైగా తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని సహాయక పనులు చేస్తున్నారని, మరికొందరు ప్రమాదంలో చిక్కుకోకూడదనే జాగ్రత్తగా ముందుకెళ్తున్నామని చెప్పారు. టన్నెల్‌లో ఎనిమిది రోజులుగా రెస్క్యూ టీంల సహకారంతో

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
02-03-2025
2

## సాలుర పీ.హెచ్.సీని తనిఖీ చేసిన కలెక్టర్...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు.ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు.ఇన్ పేషంట్ వార్డును సందర్శించి ఉన్న సదు పాయాలను గమనించారు.రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఇటీవలి కాలంలో పీ.హెచ్.సీ ని సంద ర్శించారా అని ఆరా తీశారు. సమయ పాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వ ర్తించాలని,అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ప్రజలకు అందు బాటులో ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న పీ.హెచ్.సీ పాత భవనాన్ని పరిశీలించిన జిల్లా పాలనాధికారి, కొత్త భవనం మంజూరీ వివరాల గురించి ఆరా తీశారు. వైద్య సేవలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్ కుమార్ తదతరులున్నారు.

## సదరం దరఖాస్తుదారులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలి

- దరఖాస్తులను అక్షర దోషాలు, తప్పులకు ఆస్కారం లేకుండా తీసుకోవాలి
- యుడిఐడి పోర్టల్ ద్వారా 21 రకాల కేటగిరీలను చేర్చారు
- తల సేమియా, ఆటిజం, యాసిడ్ బాధితులు, న్యూరో సంబంధిత బాధితులూ దరఖాస్తు చేసుకోవచ్చు
- దరఖాస్తుదారులకు అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

సదరం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకుని, వైకల్య నిర్ధారణ కోసం హాజరయ్యే వారికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. సదరం సేవలను సులభతరం చేస్తూ ఇటీవలే కొత్తగా యూనిక్ డిజెబిలిటీ ఐ.డీ (యూడీఐడీ) పోర్టల్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యల గురించి శనివారం సెర్ప్ సీ.ఈ.ఓ దివ్య దేవరాజన్ కలెక్టర్లు, డీఆర్డీఓలు, డిడబ్ల్యూఓలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోతో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆయన ఛాంబర్ నుంచి వీ.సీలో పాల్గొన్నారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై, సదరం సర్టిఫికెట్ల కోసం ఇకనుండి యు.డీ.ఐ.డీ పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకునేలా చూడాలన్నారు. ఆన్లైన్ లో నేరుగా కానీ, మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న వారికి సంక్షిప్త సందేశం (ఎస్.ఎం.ఎస్) ద్వారా సదరం క్యాంపునకు ఎప్పుడు హాజరు కావాలనే సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుందన్నారు. అయితే ఆన్లైన్లో దరఖాస్తు చేసే సమయంలో అక్షర దోషాలు, ఇతర తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ మేరకు మీ సేవ ఆపరేటర్లకు శిక్షణ అందించాలని సూచించారు. ఇప్పటివరకు ఐదు రకాల కేటగిరీల వారికే మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని, కొత్తగా రూపొందించిన యూడీఐడీ పోర్టల్ లో 21 రకాల కేటగిరీలను చేర్చారని కలెక్టర్ వివరించారు. తలసేమియా, ఆటిజం, యాసిడ్ బాధితులు, న్యూరో సంబంధిత బాధితులు కూడా సదరం కోసం యూడీఐడీ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సదరం శిబిరాలలో వైకల్య నిర్ధారణ జరిగిన మీదట సదరం సర్టిఫికెట్లను స్మార్ట్ కార్డు రూపేణా పోస్టల్ శాఖ ద్వారా ఇంటి చిరునామాకు పంపిస్తారని అన్నారు. చేయూత పెన్షన్లతో పాటు ఇతర అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల లబ్ధి కోసం సదరం స్మార్ట్ కార్డు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. ఆన్లైన్ ద్వారా కూడా సదరం సర్టిఫికెట్ ను ఎప్పుడైనా డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. కాగా, వైకల్య నిర్ధారణ కోసం శిబిరాలకు వచ్చే దరఖాస్తుదారులకు తాగునీరు, టాయిలెట్స్, కూర్చునేందుకు కుర్చీలు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో పెంకుటిల్లు దగ్ధం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని కుమ్మర్ గల్లీ 29వ వార్డులో వెండి సాయిలుకు చెందిన పెంకుటిల్లు శనివారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో భారీ ఆస్తి నష్టం సంభవించింది. మంటలను గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

## సిర్పూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని అక్షయకు జాతీయస్థాయి ఉత్తమ కథా బహుమతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



మోపాల్ మండలంలోని సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 10వ తరగతి విద్యార్థిని టీ. అక్షయకు జాతీయస్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫిక్షన్ కథా పోటీలో బహుమతి లభించిందని ప్రధానోపాధ్యాయులు వి.సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఇటీవల సైన్స్ ఫిక్షన్ కథల పోటీలు హైదరాబాదులోని బాల సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలకు సిర్పూర్ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు రాసిన 15 కథలను పంపించగా అందులో నుంచి టీ.అక్షయ రాసిన "రూపాలు మార్చుకునే రోబో"అనే కథ ఉత్తమ కథగా బహుమతిని గెలుచుకుందని వారు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల తెలుగు విద్యార్థులు 143 మంది పాల్గొన్న ఈ సైన్స్ ఫిక్షన్ కథల పోటీలో తమ పాఠశాల విద్యార్థి ఉత్తమ బహుమతిని గెలుచుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ విద్యార్థులకు కథా రచనల్లో మెలకువలను నేర్పించి మార్గదర్శనం చేసిన తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావును ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అక్షయకు సంస్థ వారు అందించిన నగదు బహుమతి వెయ్యి రూపాయలను,సర్టిఫికెట్ ప్రధానోపాధ్యాయుని చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, వందన, గాయత్రీ, నీలేశ్, అక్బర్ బాషా, డాక్టర్ హజారే శ్రీనివాస్,లలిత విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పాలభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాదిగ అమరవీరుల చిత్రపటాలకు మాక్లూర్ మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) ఆధ్వరములో శనివారం మండలపరిది మానిక్ బండార్ చౌరస్తా వద్ద పాలాభిషేకం నిర్వహించి,నివాళులు అర్పించారు .పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ అదేనుసారం ఎంఆర్ పియస్ , అనుబంధ సంఘాల నాయకుల, వర్గీకర పోరులో, అశువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, మీ త్యాగం గొప్పదని, మాదిగజాతి మరువలేనిదని, గుర్తిస్తు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాక్లూర్ మండల ఇంచార్జ్ గుంటి పద్మ మాదిగ, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పంగెర చిరంజీవి, సీనియర్ నాయకులు దర్గల సాయిలు,, ఉల్లెంగ లక్ష్మన్, ఒడ్డెన్న, చిన్నరెడ్డి, డక్ ఫారం కొత్త పెద్ద గంగాధర్, ఒడ్డెన్న, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సైన్స్ ఫిక్షన్ కథల పోటీల్లో శ్లోకాకు ఉత్తమ కథా బహుమతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయస్థాయి సైన్స్ ఫిక్షన్ కథల పోటీలలో విజయ్ హై స్కూల్ విద్యార్థి ఆర్. శ్లోక ఉత్తమ కథా బహుమతి గెలుచుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ వి. ప్రభాదేవి తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని లీలావతి దావే సంస్థ ఆధ్వర్యంలో కౌమార బాలల కోసం సైన్స్ ఫిక్షన్ కథల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల నుంచి సుమారు 143 మంది పోస్ట్ ద్వారా తమ కథలను పంపించారు. అందులోని 10 ఉత్తమ కథలను ఎంపిక చేయగా వవిజయ్ హై స్కూల్లో 9వ తరగతి చదువుతున్న శ్లోక రాసిన "చంద్రబిందు" అనే కథ ఉత్తమ కథగా ఎంపికైంది. దీంతో వెయ్యి రూపాయల నగదు బహుమతితోపాటు ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, విజయ్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ అమృతలత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్లోకను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి. సుజాత పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై నుండి పడి యువకుని దుర్మరణం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నడుస్తున్న ట్రాక్టర్ పై నుండి కిందపడడంతో ట్రాక్టర్ చక్రాలు పైకి ఎక్కి ఓయువకుడు మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలం జాన్కంపేట శివారులో శనివారం చోటుచేసుకొంది. డస్ట్ పౌడర్‌తో వెళుతున్న ట్రాక్టర్ పై లిఫ్ట్ కొట్టి వెళుతున్న మిట్టపల్లికి చెందిన తెడ్డు శ్రీకాంత్(23) యువకుడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పై నుండి కిందజారీపడిపోయాడు. దీంతో అదే ట్రాక్టర్ ఆ యువకునిపై నుండి వెళ్లడంతో చక్రాల కింద నలిగిపోయి తీవ్ర రక్త స్రావమై అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఎడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుని తల్లి తెడ్డు సుజాత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు.ఇదిలా ఉండగా మృతుడు సదరు ట్రాక్టర్ అటుగా వెళుతుండగా లిఫ్ట్ అడిగి ట్రాక్టర్ ఎక్కినట్లు ట్రాక్టర్ డ్రైవర్ సిరివేణి రవి పేర్కొన్నారని ఎస్సై తెలిపారు.

## జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్‌లు అమలు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని జిల్లా అధ్యక్షుడు నల్ల సురేష్ డిమాండ్ చేశారు. శనివారం బోధన్ పట్టణంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో అమరవీరుల రుద్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఉద్యమ సమయం జరిగిన పోరాటంలో పలువురు అమరులు అవడం జరిగిందన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్ళడం జరిగిందని అన్నారు. వర్గీకరణ బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించి తీర్మానం చేయడం జరిగిందన్నారు. మార్చి పదవ తేదీ లోపు పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ అమర వీరుల కుటుంబాలలో ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీ దల్లా సురేష్, మాదిగ బోధన్ నియోజకవర్గం ఇంచార్జ్ కనిగేకర్ గంగాధర్ మాదిగ, మోచి సంఘం నాయకులు సింధి శంకర్, బోధన్ ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి వెంకటేష్ మాదిగ, మేతరి సాయికుమార్, అశోక్ మాదిగ, రాకాసిపేట్ సాయి, పులి అభినయ్, శేఖర్, మోహన్ రావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్, చీఫ్ కమర్షియల్ మేనేజర్ రమేష్‌ను కలిసిన చాంబర్ ఆఫ్ కామర్స్



కంటైనర్ డిపో మంజూరు పై చాంబర్ ఆఫ్ కామర్స్ హర్షం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రైల్వేస్టేషన్ ను సందర్శించిన ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎన్. రమేష్ ను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిజామాబాదు అధ్యక్షులు రావులపల్లి జగదీశ్వర్ రావు ఆధ్వర్యంలో కలిసి నిజామాబాదు వర్తకుల సమస్యలపై చర్చించారు. సరుకుల ఎగుమతుల గురించి కంటైనర్ డిపో అవసరాన్ని వివరించగా సానుకూలంగా స్పందించిన ఆయన వెంటనే కంటైనర్ డిపోను మంజూరు చేసినట్లు జగదీశ్వర్ రావు తెలిపారు. అయితే డిచ్ పల్లిలో లేదా జానకంపేటలో కాని వ్యాపారుల కోరిక మేరకు అతీ త్వరలో నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇతర రైల్వే ట్రాన్స్పోర్ట్ సమస్యలపై ఒక ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ పసుపు వ్యాపారస్థులు రమేష్ గుప్తా, ఆకుల సందీప్, కార్యదర్శి కమల్ ఇనాని ప్రిన్సిపల్, మేనేజర్ రమేష్ ను ను కలిసిన వారిలో ఉన్నారు. జిల్లాకు కంటైనర్ డిపో రావడం గొప్ప విషయమని, సరుకులు తొందరగా పంపడానికి వీలవుతుందని ప్రముఖ వ్యాపారులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో మేనేజర్ రమేష్ ను కృతజ్ఞత పూర్వకంగా సన్మానించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# అలీసాగర్ రిజర్వాయర్‌లో నీటికి కొదువలేకుండా చూడాలి..





## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అలీసాగర్ లిఫ్ట్ కింద ఉన్న 53వేల ఎకరాలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని అలాగే అలీసాగర్ రిజర్వాయర్ ను నిజాంసాగర్ కెనాల్ ద్వారా నీటితో నింపుకొని ఉంచాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు సూచించారు.శనివారం ఎడపల్లి మండలంలోని డి46 కెనాల్ ను ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు.అలీసాగర్ రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా 12వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది.ఈ క్రమంలో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని రైతుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి క్షేత్రస్థాయిలో కెనాల్లను పరిశీలించి చివరి ఆయకట్టు వరకు నీరందే విధంగా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అంతే కాకుండా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందుగానే నిజాంసాగర్ ద్వారా అలీసాగర్ రిజర్వాయర్‌ను నింపి పెట్టుకోవాలని రైతులకు సాగునీరు అవసరమున్నప్పుడు అలీసాగర్ ద్వారా డిస్ట్రిబ్యూటర్ కెనాల్లను నీటినివదలాలని అన్నారు.కెనాల్ ల ద్వారా వచ్చే నీటిని రైతులు జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. నీటిని వృద్దా చేయవద్దని సూచించారు.ఎమ్మెల్యే వెంట ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, జిల్లాగ్రంథలయం చైర్మెన్ అంతిరెడ్డి రాజరెడ్డి, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, ఎల్లయ్యయాదవ్, ఈరంటీలింగం, సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, బంజకామప్ప,ఇరిగేషన్ సిబ్బంది డీఈ లోక్యనాయక్, ఈఈ బలరాం,గోపాల్,మార్కెట్ కమిటి డైరెక్టర్లు,రైతులు నాయకులు,తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పాత అంబేద్కర్ భవన్లో ఎమ్మార్పీఎస్, మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా ఎస్సీ వర్గీకరణ యుద్ధంలో ఆసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆసువులు బాసిన మాదిగ జాతి అమరవీరులకు ఎస్సీ వర్గీకరణను వెంటనే అసెంబ్లీలో ప్రవేశపెట్టి సాధించే దిశగా మరో పోరాటానికి పిలుపునిచ్చిన మందకృష్ణ ఆదేశాలను పాటించి 11 శాతం రిజర్వేషన్ సాధించి అమరులకు అంకితం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్మల సురేష్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు సరికాల పోశెట్టి, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ నూతపల్లి మారుతి, బాబా, శ్రీనివాస్, మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు తెడ్డు గంగారం, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మైలారం బాలు, నాగభూషణం, అర్బన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మహేష్ కుమార్, మహిళా విభాగం ప్రతినిధులు యమునక్క, సత్తెక్క, ఎంఆర్పిఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా సైక్లింగ్ బృందం ఖరారు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు నిజామాబాద్ జిల్లా సైక్లిస్టుల బృందం ఖరారైంది. నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావు ఆధ్వర్యంలో కంఠేశ్వర బైపాస్ రోడ్ లో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించారు. ఇందులో భాగంగా అండర్ 14, 16, మెన్ అండ్ ఉమెన్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా బృందానికి ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా బృందం ఈనెల 7 నుంచి 9 వరకు హైదరాబాద్ లో జరిగే 9వ రాష్ట్రస్థాయి మౌంటెన్ బైక్ సైక్లింగ్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నట్లు విజయ్ కాంత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజ్కుమార్ సుబేదార్, టి. సూర్య ప్రకాష్, అసోసియేషన్ బాధ్యులు గడ్డం రవి, దుర్గా మల్లేష్, శ్రీధర్ రావు, ఆర్. నరేష్ పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా సైక్లింగ్ బృందానికి కోచ్ గా ఆర్. నరేష్, మేనేజర్ గా గడ్డం రవి వ్యవహరించనున్నట్లు కార్యదర్శి విజయ్ కాంతారావు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారి వివరాలు అండర్ 14 బాలికల విభాగంలో వై. రితిక, జి. లాస్య, సిహెచ్ నయనా, టి. ప్రగ్యాన నేత్ర, బాలుర విభాగంలో ఎం.ఏ. రషీద్, అఖిల్ చారి, టీ. ప్రణయ్. అండర్ 16 బాలికల విభాగంలో ఎన్. మేఘన, డి. అని, కె. రిషిత, కె. శ్రావ్య. బాలుర విభాగంలో కే. కార్తికేయ, బి. విజయ్ రాజ్, షేక్ ముబీన్, ఎమ్. ఏ. అఫరాన్, డి. వెంకటేష్. ఉమెన్ విభాగంలో శిల్పా చౌహన్, జ్యోతి, మెన్ విభాగంలో గడ్డం రోహిత్, సిహెచ్ రిసెంద్ర, ఏ. సాయి తేజ, మురళీధర్ రావు ఉన్నారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నీలో ఆర్ఎస్బి జట్టుకు మనవాళ్లు

## ఏజీ ఆఫీస్ నుంచి సుమన్, ఇన్కమ్ టాక్స్ నుంచి శివకుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్లో నిజామాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు ఉద్యోగ క్రీడాకారులు "రీజనల్ స్పోర్ట్స్ బోర్డ్ హైదరాబాద్" జట్టు తరపున ప్రాతినిధ్యం వహించారు. ఇందూరు గడ్డపై పుట్టి అంచలంచలుగా ఎదుగుతూ వీరు తమదైన శైలిలో ప్రతిభ నైపుణ్యతలను ప్రదర్శిస్తున్నారు. వారి ఆట తీరు అందర్నీ భళా అనిపించి ఆకట్టుకుంటున్నారు. వారెవరో కాదు ఇందూరుకు చెందిన గరుగుల సుమన్ కుమార్, రేంజర్ల శివకుమార్. అయితే గరుగుల సుమన్ కుమార్ హైదరాబాదులోని ఏజీ ఆఫీస్ లో సీనియర్ ఆడిటర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. అదేవిధంగా రేంజర్ల శివకుమార్ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇన్కమ్ టాక్స్ ఆఫీసులో ఆఫీస్ సూపర్డెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. వీరి ప్రతిభ నైపుణ్యతలకు అరుదైన అవకాశాలు వరిస్తున్నాయి. దీంతో హైదరాబాదులోని రీజినల్ స్పోర్ట్స్ బోర్డ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించారు. అయితే ఆంధ్రప్రదేశ్ లోని ఈస్ట్ గోదావరి జిల్లా కాకినాడలో గత 15 రోజులుగా నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్లో ఆర్.ఎస్.బి జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకున్నారు. అంతే కాకుండా ఆల్ ఇండియా టోర్నమెంట్లో శివకుమార్ నాలుగు గోల్ లు, సుమన్ రెండు గోల్ లు చేశారు. ఇదిలా ఉండగా ఫైనల్ మ్యాచ్ లో స్వల్ప తేడాతో ఓడిన రీజినల్ స్పోర్ట్స్ బోర్డ్ హైదరాబాద్ జట్టు రన్నర్ అప్ ట్రోఫీని దక్కించుకుంది. ఈ జట్టులో సుమన్, శివ ఇద్దరు అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా హాకీ అసోసియేషన్ బాధ్యతలు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాలు, జిల్లా ఒలంపిక్ సంఘం బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు వీరు ఇరువురిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి

## పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య

## నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు

## యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పి.ఆర్.శాఖ కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు.శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ .డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతు లను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాద నలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనం గా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలన్నారు.ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. మధుసూదన రాజు, డి.డబ్ల్యూ.ఓ. ధనమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు, ఆర్ఏంఓ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు నైపుణ్యతపై శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 18 రకాల ట్రేడ్లలో (మేషన్, టైలరింగ్, కార్పెంటర్ రంగాలు మినహా) శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం క్రింద అందిన దరఖాస్తులలో ఎల్-1 స్థాయిలో మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న వాటిని నిబంధనల మేరకు పరిశీలించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. యువతకు భవన నిర్మాణ రంగం, పెయింటింగ్, ఎలక్ట్రిషియన్, కార్పెంటర్, ప్లంబింగ్, మోటార్ సైకిల్ మరమ్మత్తు వంటి వాటిపై శిక్షణ అందించాలని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వ్యవసాయ రంగానికి సంబంధించి సేంద్రియ ఎరువుల తయారీ, ఉద్యానవన పంటలు ఇతర అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. యువత ప్రస్తుత సమాజంలో డిమాండ్ ఉన్న రంగాలను ఎంచుకొని శిక్షణ పొంది జీవితంలో స్థిరపడే అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. జిల్లాలో మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం నాయక్, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మంచిర్యాల ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ వై రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నస్పూర్ ఎస్ఐ, కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజైనా ఫిబ్రవరి 27న నస్పూర్ పోలింగ్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనలో నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్, కాంగ్రెస్ నేతలపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కరీంనగర్ పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి, అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజిపి లకు బిజెపి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, పోలింగ్ రోజున నస్పూర్ పోలింగ్ స్టేషన్ వద్ద జరిగిన ఘటనలో నస్పూర్ ఎస్ఐ సుగుణాకర్ బీజేపీ నాయకుడైన కమలాకర్ పై చేయి చేసుకున్నారని, అదేవిధంగా కాంగ్రెస్ గుండాలు బిజెపి కార్యకర్తలపై రాళ్ల దాడి చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బత్తుల సమ్మయ్య లు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో జాగిలాల పాత్ర కీలకం

## రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి

## కమిషనరేట్ కు మూడు పోలీస్ జాగిలాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




నేరాల నియంత్రణలో, నార్కోటిక్, ఎక్స్ ప్లోజివ్ ల గుర్తింపులో పోలీస్ జాగిలాల పాత్ర చాలా కీలకమని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజీ తెలిపారు. శనివారం కమిషనరేట్ కు కేటాయించబడిన డాగ్స్, డాగ్స్ హాండ్లర్స్ లు రామగుండం కమిషనరేట్ లో సిపి ఎం శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనరేట్ కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఏడాది పాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు శుక్రవారం పాసింగ్ అవుట్ పరేడ్ పూర్తి చేసుకొని, మూడు జాగిలాలు కమిషనరేట్ కు రావడం జరిగిందన్నారు. ఈ మూడు జాగిలాలు నార్కోటిక్ డాగ్ (జెస్సి) గంజాయి, మత్తు పదార్థాల గుర్తింపులో, స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్ ప్లోజివ్ గుర్తింపులో, ట్రాకర్ డాగ్ (టైసన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడంలో సంవత్స రకాలం శిక్షణ పొంది కమిషనరేట్ కు రావడం జరిగిందని వివరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి, పట్టుకోవడంలో, ఎక్స్ ప్లోజివ్స్, బాంబ్ లను గుర్తించిన విధంగానే డ్రగ్స్, గంజాయిని ట్రేస్ చేసేందుకు ఈ నార్కోటిక్ స్నిఫర్ డాగ్స్ కీలక పాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఆర్ఐ లు వామనమూర్తి, శ్రీనివాస్,మల్లేశం, సంపత్, సిసి హరిష్ లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పని దినాలు పెంచి కూలీల సంఖ్య లక్ష్యం చేరాలి**

**రంజాన్ మాసంకు ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని మండల స్పెషల్ ఆఫీసర్స్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ విస్తరణ అధికారులు, తహసిల్దార్స్ , సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేశామని, జిల్లాలో మొదటి సంవత్సరం 3196, ఒకేషనల్ 1199, మొత్తం 4395, మంది, రెండవ సంవత్సరం 3716, ఒకేషనల్ 1206, మొత్తం 4922, మొత్తం ( 9317) మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, మొత్తం (20 )పరీక్ష కేంద్రాలు, చీఫ్ సూపర్ డెంట్స్ 05, ఫ్లయింగ్ స్క్వాడ్ 1, ఇన్విజిలేటర్స్ 219, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అమలు చేస్తూ పక్కగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పని దినాలు పెంచి కూలీల సంఖ్య లక్ష్యం చేరాలనీ, స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంజూరు అయిన పనుల వివరాలు నమోదు చేయాలని, సూచించారు.



రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లాలో ఉన్న మసీదులలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గ్రామపంచాయతీ, పోలీస్, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, లేబర్, అగ్నిమాపక, సివిల్ సప్లై, తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో కలిసి రంజాన్ పండుగ మాసం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీర బ్రహ్మాచారి, సంబంధిత జిల్లా అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి నూతన ఎంఈఓగా శివలింగ్ గాలప్ప బాధ్యతలు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల విద్యాశాఖాధి కారిగా శివలింగ్ గాలప్ప శనివారం బాధ్యతలు స్వీక రించారు. గతంలో ఎడపల్లి ఇంచార్జి ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించిన కట్టఆంజనేయులు ఇంచార్జిగా విధులు నిర్వహించగా ఇటీవల ఎడపల్లి ఎంఈఓగా బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర విద్య శాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం శివలింగ్ గాలప్ప బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు మండల విద్యావనరుల కేంద్రంలో ఇంచార్జి ఎంఈఓ శివలింగ్ గాలప్పను పిఆర్టియు ఎడపల్లి మండల శాఖ అధ్యక్షుడు సాయిరెడ్డి, ప్రధానకార్యదర్శి తూప్రాన్ గోవర్ధన్, మాజీ ఎంఈఓలు కట్ట ఆంజనేయులు,మండల పిఆర్టియు అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీని వాసరావు, జాయింట్ సెక్రటరీ లింగా బాలేష్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు, నరేందర్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రామారావు, దత్తాత్రి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, నిజామొద్దీన్, రవికుమార్, సన్మానించారు. శివలింగ్ గాలప్ప కుర్నాపల్లి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలో మార్చి 5 నుండి మార్చి 25 వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య లతో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, సంబంధిత అధికారులతో ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4 వేల 965 మంది జనరల్, 935 మంది ఒకేషనల్, ద్వితీయ సంవత్సరంలో 5 వేల 625 మంది జనరల్, 1 వేయి 15 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రశ్నా పత్రాలు తరలించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి, అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, ప్రశ్నా పత్రాలు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆయా రూట్లలో సమయానుసారంగా బస్సులు నడిపించాలని సూచించారు. పరీక్ష ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలను బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ముఖ్య పర్యవేక్షకులు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# ప్రభుత్వ భూమిని పరీరక్షించండి

**బీఎస్పీ నేత ముల్కల్ల రాజేంద్రప్రసాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలోని ప్రభుత్వ భూములను అక్రమార్కులు, రీయల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధ హస్తాల నుంచి కాపాడి విలువైన ప్రభుత్వ ,భూములను పరిరక్షించాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ కోరారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ సభావత్ మోతిలాల్ కు వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, మండలంలోని మందమర్రి శివారు సర్వే నంబర్ 364 లో ఎకరం 30 గుంటలు భూమి రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వ భూమిగా ఉందని, సదరు ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంచర్ వేసి ప్లాట్లుగా చేసి అమ్మకాలు జరిపారని ఆరోపించారు. అదే వెంచర్లో కొన్ని సంవత్సరాల క్రితం ఫామ్ హౌస్ నిర్మించారని, అయినప్పటికీ రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకుండా ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారని విమర్శించారు. ఈ ప్రభుత్వ భూమిపై సమగ్ర విచారణ జరిప, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడంతో పాటు అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తొలగించి, ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణంలో అనుమతి లేకుండా వెలుస్తున్న అక్రమ వెంచర్లపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అదికారులు విఫలమైతే బీఎస్పీ ఆద్వర్యంలో ప్రజలను కలుపుకొని, ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు వేముల వీరేందర్, దాగామ శ్రీనివాస్, కుమ్మరి కృష్ణ చైతన్య లు పాల్గొన్నారు.

# మానవాళి పరిరక్షణలో పక్షుల పాత్ర ముఖ్యమైనది

**ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సువర్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పక్షులు జీవ వైవిధ్యంతో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, మానవాళికి మేలు చేస్తున్నాయని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ సువర్ణ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్, నేచర్ కన్జర్వేషన్ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కవ్వాల్ బర్డ్ ఫెస్టివల్ కార్యక్రమంలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సిసిఎఫ్ శరవణన్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల అటవీ శాఖ అధికారులు శివ్ ఆశిష్ సింగ్, నీరజ్ కుమార్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ బర్డ్స్ స్టడీస్ (రిషివాలీ) డాక్టర్ శాంతారామ్, వెట్ లాండ్స్ ఎక్స్పర్ట్ డాక్టర్ గుజ్జా భిక్షం, బర్డ్స్ మైగ్రేషన్ స్టడీస్ ప్రముఖులు డాక్టర్ సాతియా సెల్వం, హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ ఎన్జిఓ సీతారాంరెడ్డి, బర్డ్ బయోజియోగ్రఫీ ప్రముఖులు డాక్టర్ రాబిన్ విజయన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మాట్లాడుతూ, పర్యావరణంలో పక్షుల ప్రాముఖ్యత ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఈ నేపథ్యంలో బర్డ్ ఫెస్టివల్ వర్క్ షాపులు దోహదపడతాయన్నారు. పక్షుల సంరక్షణ ఒక అలవాటుగా మార్చుకోవాలని, ఇందుకోసం కార్పొరేట్ సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పర్యావరణంలో పక్షుల శబ్దాలను పరిశీలిస్తూ, వాటి గురించి నిపుణుల సహాయంతో వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. దేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విద్యార్థి దశలోనే పక్షులపై ప్రేమ చూపిస్తూ ఒక అలవాటుగా చేసుకోవడం వలన ప్రధాని అయిన తరువాత సైతం పక్షుల పరిరక్షణ, అధ్యయనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. హైదరాబాద్ వంటి నగరాలలో కాకులు చాలా వరకు అంతరించి పోయాయని, రాష్ట్ర పక్షి అయిన పాలపిట్టను దసరా పర్వదినాలలో బంధించి చూడటం



నేరమని, సహజ సిద్ధంగానే చూడాలని సూచించారు. పిచ్చుక జాతి అభివృద్ధి కోసం మనమందరం సమిష్టిగా కృషి చేద్దామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ లలో గోదావరి, ప్రాణహిత నదీ తీరాన ఉన్న అటవీ ప్రాంతంలో పక్షి సంపద అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా అధిక మొత్తంలో అటవీ ప్రాంతం కలిగి ఉందని, జిల్లాలోని అడవులలో అనేక రకాల పక్షి జాతులు జీవిస్తున్నాయని తెలిపారు. విద్యాసంస్థలలో విద్యార్థులను చారిత్రాత్మక ప్రదేశాలకు తీసుకువెళ్ళి విజ్ఞానం కల్పించడంతో పాటు జీవ వైవిధ్యంలో ప్రక్షుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించాలన్నారు. వర్క్ షాప్ లో దేశంలోని వివిధ ప్రాంతాలలో సంచరిస్తున్న పక్షుల వివరాలు, వాటి జీవన విధానం, పర్యావరణంలో పక్షుల పాత్రపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ సంచరించే వివిధ రకాల పక్షులతో కూడిన బ్రౌచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎఫ్డిఓ సర్వేశ్వర్ రావు, వరల్డ్ వైల్డ్ లైఫ్ అధికారులు ఫరిదా తంపాల్, బండి రాజేశ్వర్, పలు స్వచ్ఛంద సంస్థల ప్రముఖులు, అటవీ శాఖ అధికారులు, ములుగు అటవీ కళాశాల విద్యార్థులు, జిల్లాలోని పాఠశాలల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు కొరకు దరఖాస్తులు స్వీకరణ

**జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి శనివారం ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉర్దూ అకాడమీ సంచాలకులు, కార్యదర్శి ఆదేశాల ప్రకారం 2023 సంవత్సరానికి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు కొరకు జిల్లాలోని ఆశావహులైన ఉపాధ్యాయులు మార్చి 5 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 20, 2025న జారీ చేయబడిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తు ఫారం తగు నిబంధనలు, షరతులతో జతచేయబడిందని, ఆసక్తి గల అభ్యర్థులు జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మొదటి అంతస్తు ఎఫ్-5లో గల మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో సంప్రదించి, ఉచితంగా దరఖాస్తు ఫారం పొందవచ్చునన్నారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8555841417 నకు సంప్రదించవచ్చునని తెలిపారు.

# కాంట్రాక్టు కార్మికులు మరో పోరాటానికి సిద్ధం కావాలి

**(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్**

**ఏరియా సివిల్ కాంట్రాక్ట్ కార్మికుల నూతన ఫిట్ కమిటీ ఎన్నిక**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కనీస వేతనాల పెరుగుదలకై కాంట్రాక్ట్ కార్మికులు మరో పోరాటానికి సిద్ధం కావాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు)రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ఏరియా సివిల్ కాంట్రాక్ట్ కార్మికుల సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలతో కనీస వేతనాల జీవోలను సవరించకుండా కాంట్రాక్ట్, కార్మికుల వేతనాల పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీంతో కార్మిక వర్గం శ్రమ దోపిడీకి గురవుతు, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక, కొనుగోలు శక్తిలేక కుటుంబాలను పోషించుకోలేని దుస్థితిలోకి కార్మిక వర్గం వెళ్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కాంట్రాక్ట్ కార్మికులంతా ఏకమై ఐక్య పోరాటాలతో కనీస వేతనాల పెంపుదల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సివిల్ కాంట్రాక్ట్ కార్మికుల నూతన పిట్ కమిటీ ఎన్నుకున్నారు. పిట్ కమిటీ అధ్యక్షుడిగా అల్లంల వెంకటేష్ కార్యదర్శిగా ఎండి ఇమామ్, ఉపాధ్యక్షులుగా జంగంపల్లి సతీష్, ఈ శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా బి సదానందం,ఎం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా ఎం శివకుమార్, ప్రచార కార్యదర్శిగా ఎం తిరుపతి కమిటీ సభ్యులుగా ఈ సారయ్య, ఏ రాజయ్య, కే సందీప్, ఆర్ బాలరాజు, ఎస్ రమేష్, ఆర్ శ్రీనివాస్, కే సాగర్, కే రంజిత్, టి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రాజేంద్ర ప్రసాద్, యూనియన్ నాయకులు, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఆధ్వర్యంలో మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శుక్రవారం ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 4న పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో ఏరియాలోని ఉద్యోగుల కుటుంబ సభ్యులకు (మహిళలు), మహిళ ఉద్యోగులు, చుట్టుపక్కల గ్రామాల మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏరియా ఉద్యోగుల కుటుంబ సభ్యులు (మహిళలు), మహిళ ఉద్యోగులు, చుట్టుపక్కల గ్రామాల మహిళలు, ఏరియాలోని మహిళలందరూ ఈ పోటీలో పాల్గొనాలని కోరారు. పోటీలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు, కన్సోలేషన్ బహుమతులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# ఫీజు బకాయిలను విడుదల చేయాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ఉత్తరాలు**

**పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులు రావాల్సిన ఫీజు బకాయిలు 8500 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. పిడిఎస్యూ విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులచే పోస్ట్ కార్డుచే ఉత్తరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు, పై చదువులు చదవాలంటే స్కాలర్షిప్ లు రాక కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వక, డబ్బులు కట్టలేక, విద్యార్థులు కూలి పనులు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆస్కార్, అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ విద్యారంగంపై లేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి, నేడు గద్దెనెక్కిన తర్వాత విద్యను నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పెట్టాలని, వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించి, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో పిడిఎస్యూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయడంతో పాటు ప్రగతి భవన్ ను ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా నాయకులు సికిందర్, కార్తీక్, వంశీ, మానస, వైష్ణవి, విద్యార్థులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# అమరవీరుల త్యాగాలను ఎన్నటికీ మరువం

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య మాదిగ**

**మండల ఇంచార్జ్ జీడి సారంగం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ఊపిరిపోస్తూ, పోరాటంలో కొంత మంది తమ ప్రాణాలను త్యాగం చేసి, ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేస్తూ, వర్గీకరణ ఉద్యమంలో అసులు బాసిన అమరుల త్యాగాలను మాదిగ జాతి ఎన్నటికి మరిచిపోదని మాదిగ హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జిల్లా అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య మాదిగ, మండల ఇంచార్జ్ జీడి సారంగం లు తెలిపారు. శనివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ముందుగా వర్గీకరణ ఉద్యమ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో అనేక ఒడిదుడుకులు, ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొంటూ, మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ సాధించడం జరిగిందని తెలిపారు. వర్గీకరణ ఉద్యమంలో వీరమరణం పొంది, జాతిని, జాతి ఔన్నత్యాన్ని, జాతి అస్తిత్వాన్ని కాపాడిన ప్రతి అమరుడికి ఈ సందర్భంగా జోహార్లు తెలియజేశారు. మార్చి 2న జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మార్చి 6న మంచిర్యాల పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తుండగా, ఈ ర్యాలీకి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. లక్షడప్పులు, వేల గొంతుకల కార్యక్రమం విజయవంతానికి జాతి మొత్తం ఏకమవుతుండగా, దానిని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం తొందరతొందరగా నామమాత్రంగా వర్గీకరణ చేసిందని ఆరోపించారు. డాక్టర్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో కొన్ని లోపాలు ఉన్నాయని, సంపూర్ణ వర్గీకరణ జరగాలని డిమాండ్ చేశారు. లబ్ధి పొందని కులాలు లబ్ధి పొందని జాబితాలో ఉండాలని, అదేవిధంగా మద్యస్థంగా లబ్ధి పొందిన కులాలు మద్యస్థంగా ఉండాలని సూచించారు. ఏబీసీ వర్గీకరణ చేసి కొన్ని కులాలకు అన్యాయం చేస్తామంటే జాతి సహించదన్నారు. వెంటనే షమీమ్ అక్తర్ నివేదికలోని లోపాలను సవరించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రతిపాదన మంత్రివర్గంలో ఇద్దరు మాదిగలకు చోటు కల్పించాలని, అదే విధంగా తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ అమలు చేసిన పార్టీకి మాదిగ జాతి ఎప్పుడు విస్మరించదని స్పష్టం చేశారు. వర్గీకరణ పోరాటంలో పట్టణంలో సైతం పెరక నరసయ్య, గిన్నారపు రవి, జూపాక సంపత్ తదితరులు అమరులయ్యారని, వారి పోరాటాలు చిరకాలం గుర్తు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజ్ కుమార్, వీహెచ్పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి తైదల జంపయ్య, నాయకులు సప్పిడి శ్రీనివాస్, రత్నం మొగిలి, వేల్పుల మధునయ్య, కాపల్లి కుమార్, వేల్పుల రాజారం, నందిపాట రవి, కన్నూరి రాజేందర్ లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన బండి సదానంద యాదవ్





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తన వద్ద పనిచేస్తున్న కుకట్ల పోశం, మల్లేశ్వరి ల కుమార్తె అంజలీ వివాహానికి ఆర్థిక సహాయం అందించి, అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్ మానవత్వాన్ని చాటాడు. శనివారం బండి సదానందం యాదవ్, లక్ష్మీ దంపతులు వారి నివాసంలో కుకట్ల పోశం, మల్లేశ్వరి, వారి కుమార్తె అంజలీ లకు 50 వేల రూపాయల నగదు, పెండ్లి బట్టలను అందజేశారు. ఈ సందర్భంగా సదానందం యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలోని కోటపల్లి మండలం జనగామ గ్రామానికి చెందిన కుకట్ల పోశం, మల్లీశ్వరి దంపతులు గత కొన్ని సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం పట్టణానికి విచ్చేసి, పట్టణం లోని తన ఇందూ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో పనిచేస్తున్నారని తెలిపారు. వారి కుమార్తె అంజలి వివాహం మార్చి 9న వారి స్వగ్రామమైన కోటపల్లి మండలం జనగామలో నిర్వహిస్తుండగా, పెళ్లి ఖర్చుల నిమిత్తం మానవత్వ దృక్పథంతో సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ -2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నీటిపారుదల శాఖ ఏఈ లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన, ఆస్తి పన్ను వసూలు, పారిశుద్ధ్య నిర్వహణ, మొక్కల పరిరక్షణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ -2020 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు, నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి, దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు రెవెన్యూ రికార్డులను సరి చూసుకోవాలని, అర్హత గల వారికి ఎలాంటి నష్టం కలుగకుండా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీల సమయంలో భూములు నీటి వనరులు, బఫర్ జోన్, ఎఫ్టిఎ లలో ఉండకుండా చూడాలని, లే అవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలన చేయాలని, నిషేధిత భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ముందుగా పెండింగ్ దరఖాస్తుల లోకేషన్ ను గుర్తించాలని, అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి, దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీల పరిధిలోని ఆస్తి పన్ను బకాయిలను 100 శాతం వసూలు చేసే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి, డంపింగ్ యార్డుకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి కాలం అయినందున గ్రామాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలని, త్రాగునీటి సమస్య లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. వేసవిలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పంచాయతీ శాఖకు సంబంధించిన డైరీ-2025ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న రెండు తెలుగు రాష్ట్రాల్లో విప్లవ ఉద్యమ నాయకుడి గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఎంఎల్ ప్రజాపంద నాయకునిగా 25 సంవత్సరాలు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసినటువంటి నాయకుడు ఆదివాసీల హక్కుల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రతిఘటన పోరాటాలు నిర్వహించిన నాయకుడు మైదాన ప్రాంతాల్లో ఉద్యమాన్ని నిర్మించి ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి తన జీవితాంతం అజ్ఞాత జీవితం గడిపిన త్యాగశీలి అయిన నాయకుడని అలాంటి నాయకుడి తొమ్మిదో వర్ధంతి సభను ఖమ్మం లో 9 3 25న ఉదయం 11 గంటలకు రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నాం. ఆ సభను జయప్రదం చేయవలసిందిగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు, చింతకాని మండల ఇన్చార్జి కోలేటి నాగేశ్వరావు పిలుపునిచ్చారు . చింతకాని మండల కేంద్రంలో రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని పోస్ట్ ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా కోలేటి నాగేశ్వరావు మాట్లాడుతూ నేడు సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడి నియంత్రిస్తున్నది సరుకుల మార్కెట్ సమాజాన్ని మనుషుల మనుషులను కలుషితం చేస్తున్నది .దేశంలో ఫాసిజం మనువాదం జత కలిసి మతం పేరుతో అగ్నికీలలు రాజేస్తున్నాయన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ 9వ తారీఖున రవన్న వర్ధంతి సందర్భంగా స్మారక కోపన్యాసాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అనేక క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్లాసుల్లో విద్యా పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు రమేష్ పట్నాయక్ ఫాసిజం వర్గ వైరుధ్యాలు పై కె.సతీష్ చందర్ సీనియర్ సంపాదకులు ప్రముఖ రచయిత మనస్మృతి మార్కెట్ సంస్కృతి పై కేజీ రామచంద్ర సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ రవన్న జీవితం సైద్ధాంతిక కృషిపై క్లాసులు ఉంటాయని, వీరితోపాటు సిపిఎంఎల్ మాస్ లైన్ సెక్రెటరీ సభ్యులు కచ్చల రంగయ్య, కే రమ, గుమ్మడి నరసయ్య, గుర్రం అచ్చయ్య, పుసులూరు నరేందర్ తదితరులు పాల్గొంటారని తెలియజేసినారు. ఈ పోస్ట్ ఆఫీస్ కరణ కార్యక్రమంలో మండల నాయకులు ఆడెపు కోటేశ్వరరావు, బైరు నాగ సురేష్ ,ముర్రి మేకల నాగరాజు, జొన్నలగడ్డ శ్రీనివాస్, పి అప్పారావు ,పి వెంకటేష్ ,నాగరాజు ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వివక్ష మనిషిని బ్రతికున్న క్షేమంగా మారుస్తుంది



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మనుషులందరూ పుట్టుకతో సమానమైనప్పటికీ కుల, మత, ప్రాంత, లింగ విభేదాలతో సరైన గుర్తింపు లేకుండా వివక్ష గురవుతున్నారని, వివక్ష మనిషిని బ్రతికున్న శవంగా మారుస్తుందని సోషల్ రిపబ్లిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది రాజలింగు మోతె తెలిపారు. శనివారం సున్న వివక్ష దినోత్సవం సందర్భంగా జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అట్టడుగు కులాలు, ఎల్జిబిటి కమ్యూనిటీ, స్త్రీలతో సహా అట్టడుగు వర్గాలు తమ జీవితంలోని వివిధ అంశాలలో వివక్షతను, పక్షపాతాన్ని ఎదుర్కొంటూనే ఉన్నారని, ప్రతి ఒక్కరూ వారి కులం,మతం, జాతి,లింగ,లైంగిక ధోరణి,సామాజిక హోదాలలో వివక్ష ఉందని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడినా వందల ఏండ్ల నుంచి దళితులు,బహుజనులు అంటరాని మంటల్లో కాలుతూ, ఊరి పొలిమేరలోనే జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దళితులు, గిరిజనుల పట్ల వారి ఆచార వ్యవహారాలు, కట్టు,బొట్టు తిండి,చదువు,ఉద్యోగాల్లో వివక్ష అనేక రూపాల్లో వ్యక్తం అవుతూనే ఉందన్నారు. అదేవిధంగా నేటికీ ఆడపిల్ల అంటే నష్టం అనే భావన సమాజంలో కొనసాగుతున్నదని, గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే, గర్భ విచ్ఛిన్నం చేయిస్తున్న సంఘటనలు నేటికీ మనం చూస్తూనే ఉన్నామన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు విద్య,వైద్యం, ఆహారం, ఆస్తి వంటి విషయాలలో తీవ్రమైన వివక్షకు గురవుతున్నారని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించినా, మానవ విలువలను కోల్పోతున్న పరిస్థితిని నేడు చూస్తున్నామన్నారు. వివక్ష అనేది నయం చేయవలసిన వ్యాధి అని, దానిని గుమ్మం నుంచి వెళ్లగొడితే, అది కిటికీలో నుంచి మళ్లీ ప్రవేశిస్తుందన్నారు. ఈ వివక్షను తొలగించడానికి ప్రభుత్వాలు ప్రయత్నించడంతో పాటు ప్రజల ఆలోచన విధానంలోనూ మార్పు తీసుకురావాలని తెలిపారు. పౌరుల నేపథ్యంతో సంబంధం లేకుండా వారికి సమానంగా,సమాన అవకాశాలు పొందేలా చూడటం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. ప్రతి ఒక్కరికీ విద్య, వైద్యం,ఉపాధి అవకాశాలను సమానంగా అందించడంతో వివక్ష లేని సమాజాన్ని నిర్మించవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నిమ్మల శంకర్, కల్లూరి క్రాంతి, కుక్క ముడి శ్రీకాంత్, షేక్ అలీ లు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

అనంతరం, మలిపురం, ఫణిగిరిటౌన్, మామిడిపల్లి. ఆదివారం సాయంత్రం.. కొత్త బ్రేకర్ మరమ్మతులు జరుగుతున్నందున సాయంత్రం 4నుంచి 6గంటల వరకు విద్యుత్ అంతరాయము కలుగునాని వినియోగదారులందరూ సహకరించగలరని ఏఈ మహేందర్ కుమార్ అన్నారు.

# రాజకీయ జోక్యం నుండి సింగరేణిని కాపాడుకోవాలి

**నూతన లేబర్ కోడ్లతో కార్మిక సంఘాల ఉనికికే ప్రమాదం**

**కార్మిక సంఘాలన్నీ ఏకం కావాలి**

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్ లతో కార్మిక సంఘాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, అదేవిధంగా రాజకీయ జోక్యం నుండి సింగరేణి కాపాడుకొని, భవిష్యత్ తరాలకు అందించే విధంగా ఇప్పటికైనా యూనియన్లన్నీ తమ సిద్ధాంతాలను పక్కనపెట్టి, యూనియన్ వ్యవస్థను కాపాడుకోవడానికి, రాజకీయ జోక్యం నుండి సింగరేణి రక్షించేందుకు అన్ని యూనియన్లు ఏకం కావడానికి ముందుకు రావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఏరియాలోని కాసీపేట 2 గనిపై యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్మికుల సొంతింటి కలతో పాటు ఇతర అంశాలపై సిఐటియు చేస్తున్న పోరాటాన్ని గమనించిన కాసీపేట 2 గనికి చెందిన పదిమంది కార్మికులు యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ కండువా కప్పి, యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానిస్తూ, వేజ్ బోర్డ్ పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ, ఇప్పటికే రాజకీయ జోక్యంతో సింగరేణి యాజమాన్యం సైతం ఎటు తేల్చుకోలేకపోతున్నదని, సింగరేణి భవిష్యత్ తరాలకు అందించకుండానే ఆర్థికంగా నష్టాల్లోకి పోయి ఖాయిలా పరిశ్రమగా మారే అవకాశం ఉన్నందున గుర్తింపు సంఘం ఏఐటియుసి అన్ని యూనియన్లను సమన్వయం చేసుకుంటూ పోరాటానికి రూపకల్పన చేయాలని సూచించారు. సిద్ధాంతపరంగా, విధానాల పరంగా ఎన్ని వైరుధ్యాలు ఉన్న, సింగరేణి రక్షణ కొరకు, కార్మికుల సంక్షేమం కొరకు యూనియన్లు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గాన్ని పరిశ్రమలను కాపాడుకోవాల్సిన అవసరం యూనియన్లకు ఎంతైనా ఉన్నందున, కార్మికులందరూ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. కార్మిక సమస్యలపై యాజమాన్యాన్ని గెలిచిన సంఘాలను ప్రశ్నించకుండా కోడ్ ఆఫ్ డిసిప్లెన్ ను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష యూనియన్ లపై అడ్డుకోవడం సరికాదన్నారు. సింగరేణికి కాపాడుకోవడానికి, లేబర్ కోడ్ ల వల్ల జరిగే ప్రమాదాన్ని కార్మికులకు వివరిస్తూ, కార్మికులను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలిపారు. యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ, గతంలో ఇదే గనిపై కేవలం ఒక వ్యక్తి ఆధారంగా యూనియన్ లో చేరుతున్నారని చెప్పిన వారికి సమాధానంగా సిఐటియు వ్యక్తిపై నడిచే యూనియన్ కాదని సిద్ధాంత పరంగా నడుస్తున్నదని స్పష్టం చేశారు. యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్ ల నాయకత్వంలో గని పిట్ కార్యదర్శి బుద్దె సురేష్ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ధనిశెట్టి సురేష్ ల ఆధ్వర్యంలో కార్మికులు ధరన్,రాజేష్,వంశీకృష్ణ, యశ్వంత్,స్వామి,శ్రీకాంత్ జాకీర్,ప్రవీణ్,శ్రావణ్ లు యూనియన్ లో చేరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అరేపల్లి రాజమౌళి, నరహరి రావు, సీనియర్ నాయకులు అలవల సంజీవ్, మైన్ కమిటీ సభ్యులు కనకం రమేష్, అర్గనైజర్లు రాజకుమార్,సురేష్ నాగరాజు, ప్రదీప్,మనోజ్, ప్రశాంత్, శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, శ్రీకాంత్,శ్రావణ్, రాజేష్, యశ్వంత్ లు పాల్గొన్నారు.

# నాగులవంచ పద్మశాలి సంఘ నూతన కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ పద్మశాలి సంఘ నూతన కమిటీ ఎన్నుకోబడినది. గౌరవ అధ్యక్షులు బాసా జానకిరామయ్య సలహాదారులు మోతుకూరి సత్యం కాముని కోటయ్య మేకల వెంకట నరయ్య వారిచే ఎన్నుకోబడినది. ప్రెసిడెంట్ పొన్నం రాంబాబు ,సెక్రెటరీ కేమ వెంకటేశ్వర్లు, కోశాధికారి చి దిరాల కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు జల్లా యాదాద్రి, జల్లా ప్రసాదు ,జల్లా శివాజీ ,మేకల సాయిబాబా, మేకల రాంబాబు, ఎలగందుల మహేష్ ,చిప్ప సైదులు ,భాష వీరబాబు ఎన్నుకోబడినారు.

# మొదటి బహుమతి నేతాజీ యూత్ సూర్యాపేట జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మహాశివరాత్రి జాతర సందర్భంగా చింతకాని మండలం నేరడ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన రెండు రాష్ట్రల స్థాయి కబడ్డీ పోటీల్లో మూడో రోజు బహుమతి ప్రదానం కార్యక్రమంలో మొదటి బహుమతి నేతాజీ యూత్ సూర్యాపేట జట్టుకు 50 వేలు రూపాయలు నేతాజీ యూత్ సభ్యులు ఇవ్వడం జరిగింది.

# అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాం

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



ఖమ్మం రీజియన్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న హైర్ బస్ డ్రైవర్లను ఎంపిక చేయకుండా తిప్పి పంపియడానికి కారణం హైర్ బస్సు ఓనర్లు ఖమ్మం ఆర్ఎం కు ఫోన్ చేసి చెప్పడం కారణమని హైర్ బస్సు డ్రైవర్లు కొంతమంది పత్రిక విలేకరులకు తెలియజేసినట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన విషయాన్ని హైర్ బస్ ఓనర్ల సంఘం ఏఐటీయూసీ నాయకత్వ దృష్టికి తీసుకువచ్చిందని, ఈ విషయంపై తడుగ ఎంక్వయిరీ చేయగా హైర్ బస్ డ్రైవర్లగా చెప్పుకునే ఎవరో ఆ తప్పుడు సమాచారాన్ని పత్రికా రిపోర్టర్లకు అందించారని తెలిసిందన్నారు. శుక్రవారం కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తల్లో నిజం లేదని, కొంతమంది పత్రిక రిపోర్టర్లను కూడా తప్పుదావ పట్టించారని ఏఐటీయూసీగా తమ భావిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైర్ బస్ డ్రైవర్స్ ,ఆధార్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలియజేశారు. కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తల కారణంగా బస్సు ఓనర్ల మనోభావాలు దెబ్బతిన్నాయని తాము భావించి చింతిస్తున్నామన్నారు. ఇకమీదట అటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని ఆయన పత్రికాముఖంగా తెలియజేశారు. శుక్రవారం వచ్చిన కొన్ని ప్రకటనలను తాము ఖండిస్తున్నట్లు ఆయన శనివారం పత్రికా విలేకరులకు తెలియజేశారు .

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
02-03-2025


# కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యతపై ఏఐటియుసి పోరాటం..

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా రెండవ మహాసభ బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిప్రభుత్వఆసుపత్రుల్లో వేలాదిమంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో శానిటేషన్, పేషంట్ కేర్ ,సెక్యూరిటీ పద్ధతుల్లో పని చేస్తున్నారని గత ప్రభుత్వం ఇచ్చిన జీవో 60 ద్వారా కార్మికులకు కనీస వేతనాలు అమలు గాకుండా, పీఎఫ్, ఈఎస్ఐ, అమలు చేయకుండా కాంట్రాక్టర్లు జేబులు నింపే ప్రయత్నం గత ప్రభుత్వం చేసిందని, ప్రస్తుత ప్రజాపాలన కాంగ్రెస్ప్రభుత్వంలోనైనాకార్మికుల వేతనాలు పెంచుకోవడంతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు కోసం ఏఐటీయూసీ పోరాటానికి సిద్ధమవుతుందని ఆ పోరాటంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడానికి సన్నద్ధం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు పర్యటన చేస్తూ సమావేశాలునిర్వహిస్తున్నామన్నారు. కామారెడ్డి జిల్లా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై .ఓమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని పోరాడుతున్న నేపథ్యంలో మోడీ ప్రభుత్వం మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చిన్నంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక. నాలుగు కోడ్ లను ఏప్రిల్ ఒకటో తేదీనుంచిఅమలుచేయించడానికి ప్రయత్నం చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఖరాఖండిగా కార్మిక వ్యతిరేక విధానాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయమని మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక చెయ్యాలని పిలుపునిచ్చారు. 8



గంటలపనివిధానంఅమలవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో 12 గంటలు పని విధానాన్ని అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అనుకుంటుందని, ఈ నేపథ్యంలో మార్చి రెండో వారం నుంచి ఏఐటీయూసీ నిర్వహించే కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బెగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బాల్రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి దశరథ్, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి డి .శంకర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రేణుక, సంతోష్ గౌడ్, కమర్ అలీ, శ్రీనివాస్, సురేఖ ,సంగీత, రజియా బేగం, ధనుంజయ్, ఎం గంగారం, సుశీల వివిధ ఏరియా ఆసుపత్రుల కార్మికులు, తదితరులు, పాల్గొన్నారు.

## మైనింగ్ పనులకు తొలగిన అడ్డంకులు ..



**తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త**

మండల పరిధిలోని తొండ గ్రామపంచాయతీలోని సర్వేనెంబర్ 98లో గల పురెళ్ళ గుట్టను గత ప్రభుత్వం మైనింగ్ పర్మిషన్ ఇవ్వడం జరిగింది. కొన్ని అనివార్య కారణాలవల్ల మైనింగ్ ప్రారంభించకపోవడం జరిగిందని యజమాన్యం తెలిపారు. శనివారం రోజున మైనింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు పరిశీలించి గ్రామ ప్రజలకు కానీ రైతులకు గాని ఈ మైనింగ్ వల్ల ఎలాంటి నష్టాలు ఉండబోవని గుర్తించి మైనింగ్ తవ్వకాలకు అనుగుణంగా ఉ ఁదని తెలిపారు. పటేల్ కో- గ్రానైట్ వారు పనులు ప్రారంభించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పటేల్ అండ్ కో గ్రానైట్ యజమాని సత్య నారాయణ మాట్లాడు తూ గత కొద్ది రోజులుగా కొంతమంది వారి స్వార్ధ ప్రయోజనాల కోసం మైనింగ్ తవ్వకాలు తవ్వకూడదని అడ్డుకుంటూ తమరిని ఇబ్బందులకు గురి చేస్తూ గత సంవత్సరంలో ఒక దేవాలయాన్ని నిర్మించి ఒక డ్రామా క్రియేట్ చేసి గ్రామ ప్రజలను ,రైతులను రెచ్చగొడుతూ జరిగే పనులకు అడ్డుపడుతున్నారని నేటితో అందరి అపోహాలు కు స్వస్తి పలుకుతూ తమ పనులు ప్రారంభించమని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలకు రైతులకు గాని ఎలాంటి ఇబ్బందులు ఎవరికి ఎలాంటి నష్టము వాటిల్ల జాగ్రత్తలు పాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి, ఎమ్మార్వో, డిప్యూటీ ఎమ్మార్వో, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో టైలర్స్ సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని**



అంతర్జాతీయ టైలర్స్ డే సందర్బంగా వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులుఇరుకుళ్ల రామకృష్ణ ఆదేశం మేరకు మన సాయి గణేష్ నగర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో టైలర్ బిక్షపతికి, టైలర్సరిత కి ,మరో ఇద్దరు టైలర్స్కి సన్మానం చేయటం జరిగింది. ఈ సన్మానం లో టైలర్స్ ను శాలువా తో సత్కరించి వారికి స్వీట్స్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులుబిజ్జాలవిశ్వనాధం,సెక్రటరీ దోగుపర్తి నాగేశ్వరావు, కోశాధికారి తెలుకుంట్ల శ్రీనివాస్ రావు , మాజీ జోన్ చైర్మన్ తెలుకుంట్ల ఓంకార్ , రీజియన్ సెక్రటరీ బూర్లే పుల్లారావు , ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు రేవూరి మల్లిఖార్జున , వర్కింగ్ ప్రెసిడెంట్ చలువాది శ్రీనివాస్ , సభ్యులు శ్రీనివాస్ , బొగ్గారపు నాగేశ్వరావు, తదితరులు పాల్గొని టైలర్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

## చింతకాని మండలంలో అమరవీరుల దినోత్సవం..

**టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని**



చింతకాని మండలంలో అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భం గా జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర మాదిగ, మండల ఉపాధ్యక్షులు కొమ్ము జాన్రాజ్ మాదిగమాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకై30సంవత్సరాలుగాజరిగిన పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు కన్నీటినివాళులర్పిస్తూ ఉద్యమా స్పూర్తిన చాటుతూ ఎస్సీ వర్గీకరణ విజయాన్ని అమరవీరులకు అంకితం చేస్తూ వారి త్యాగం వారి కృషి మాదిగ ఉప కులాలు కు అందజేశారని వాళ్ళని స్మరించుకుంటూ వారి యొక్క అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించిటం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడుచిర్రా ఉపేందర్ మాదిగ మండలఉపాధ్యక్షుడుగద్దల అనిల్ మాదిగ ,ప్రధాన కార్యదర్శి వేర్పుల హరికృష్ణ మాదిగ, జిల్లా నాయకులు గుండ్ల రాంబాబు మాది గ మండల నాయకులు ఏర్పుల నాగుల మీర మాదిగ, మండల అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ మాదిగ , మండల నాయకులు కుక్కల దిలీప్ మాదిగ, మండల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్వి నాయకులు చౌటుప్పల మోడల్ స్కూల్ సందర్శన

### విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై ఆరా!!

**టైమ్స్ అఫ్ వార్త – చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ బిఆర్ఎస్వి నాయకులు చౌటుప్పల మోడల్ స్కూల్ను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. భోజనం నాణ్యత మెరుగ్గా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని వారు చెప్పారు. నాయకులు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను పూర్తిగా విస్మరించిందని, నాణ్యమైన భోజనం అందించకపోవడం వల్ల వారికి అనారోగ్య సమస్యలు ఎదురవు తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, వెంటనే మంచి భోజన వసతి కల్పించాలని పాఠశాల యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేస్తూ, తగిన చర్యలు తీసుకునే వరకు నిరంతరం ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలని చౌటుప్పల్ మండలం నాయకులు గంగాదేవి శివ ముదిరాజ్ చౌటుప్పల్ మునిసిపల్ నాయకులు ఊదరి రాకేష్ మహమ్మద్ అతు శ్యామల చింటు వెల్లడించారు.

# సంక్షేమ బోర్డును ఎత్తివేసే కుట్రలను తిప్పి కొట్టండి

### తెలంగాణ బిల్డింగ్, కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ కుమార్ పిలుపు

**టైమ్స్ ఆఫ్ వార్త – ఖమ్మం**

భవన నిర్మాణ కార్మిక సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డును ఎత్తివేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలని తెలంగాణ బిల్డింగ్, కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని కొత్తగూడెం గ్రామంలో యూనియన్ జిల్లా అధ్యక్షులునిమ్మటూరి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన నాలుగవ మహాసభల సందర్భంగా ఏఐటి యుసి పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ముఖ్యఅతి థిగా పాల్గొని మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుకూలం గా కార్మికులకు వేతనాలు రావడం లేదన్నారు. ఒకవైపు చాలీచాలని కూలితో సతమతమవుతుంటే మరొకవైపు వలస కూలీల వలన బతుకు భారం అవుతుందన్నారు. వలస కూలీల కారణంగా స్థానిక కూలీలతోపాటు వారికి కూడా గిట్టుబాటు కావడం లేదన్నారు. 1996వ సంవత్సరములో ఏఐటియుసి నాయకులు ఇంద్రజిత్తు గుప్తా, రైతు నాయకులు చతురానన్ మిశ్రా లు ఐ కే.గుజ్రాల్ ప్రభుత్వంలో సిపిఐ ఎంపీలుగా, కేంద్ర మంత్రులుగా అప్పటి ప్రధాని ఐకే గుజరాల్ తో చర్చించి, ఒప్పించి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు సంక్షేమ బోర్డును సాధించారన్నారు. ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకున్నా ఏఐటియుసి పోరాట ఫలితంగానే పవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పడిందని ఆయన పునరుద్ఘాటించారు.



1996వ సంవత్సరంలో కేంద్రంలో సంక్షేమ బోర్డు ఏర్పడినప్పటికిని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆ బోర్డు ఏర్పడడానికి 2009 వరకు పట్టిందన్నారు. 2004 నుండి 2014 మధ్యలో యూపీఏ వన్, టూ ప్రభుత్వాలలో 7000 కోట్లకు పైగా నిధులు కేటాయించగా 2014 నుండి 2024 వరకు ఒక్క రూపాయి కూడా సంక్షేమ బోర్డుకు కేటాయించ లేదంటే కార్మికుల సంక్షేమంపై మోడీకి ఏమాత్రం శ్రద్ధ ఉ న్నదో తెలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 18 లక్షల మంది సభ్యులు సభ్యత్వం రూపంలో కట్టిన డబ్బులు, గత ప్రభుత్వాలలో విడుదల చేసిన బడ్జెట్ మొత్తంగా 1000 కోట్ల రూపాయలను గత ప్రభుత్వంలో కెసిఆర్ కాలేశ్వరం ప్రాజెక్టుకు తరలించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చే బడ్జెట్లో అయినా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుకు ఆ వెయ్యి కోట్ల రూపాయలతో పాటు మరొక 500 కోట్ల రూపాయలను చేర్చి రూ.1500 కోట్లను కేటాయించాల న్నారు. ప్రస్తుతం ఇస్తున్న ఆరు లక్షల 50వేల రూపాయల యాక్సిడెంట్ నష్టపరిహారాన్ని 10 లక్షల కు పెంచాలని, సహజ మరణానికి ఇచ్చే 1,60,000 ను 3 లక్షలకు పెంచాలని, 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు రూ.6000 లను పెన్షన్ రూపంలో ఇవ్వాలన్న డిమాండ్లతో మార్చి 28వ తేదీన చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు .

### నూతన అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక.

నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నిమ్మటూరి రామకృష్ణ, గాదె లక్ష్మీనారాయణతో పాటు, 15 మంది ఆఫీస్ బేరర్స్, 61 మంది సభ్యులతో నూతన కమిటీని మహాసభ ఎన్నుకున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.జి క్లెమెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ,ఉపాధ్యక్షులు సిహెచ్ సీతామహాలక్ష్మి, పిల్లి రమేష్ ,పేరబోయిన మోహన్ రావు, సహాయ కార్యదర్శిలు గుండె పొంగు మల్లేష్ , కోశాధికారి షేక్ ఇబ్రహీం, ఆహ్వాన సంఘం అధ్యక్షులు పగడాల మల్లేష్, ప్రధాన కార్యదర్శి రావుల హనుమంతరావు, కొత్తగూడెం సిపిఐ కార్యదర్శి ప్రతానపు రామనాథం, 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకన్న , మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులుముద్ర బోయిన అప్పారావు , నాయకులు మాడుగుల నాగేశ్వరరావు, మల కొండయ్య, కాట్ల నరసింహారావు, సామేలు , ప్రజానాట్యమండలి కళాకారులు నందు రాము వెంకట్ బృందం చే కళారూపాలు గేయాలు ఆలపించారు.

# మాదిగ అమరుల త్యాగాలను భవిష్యత్తు తరాలకు చరిత్ర గా అందిస్తాం

### ఉద్యమ అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ....

### కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ...

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**

బాన్సువాడ లో ఘనంగా మాదిగ అమరులసంస్మరణకార్యక్రమం లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై ఏండ్లుగా సుధీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూనే భవిష్యత్తు తరాలకు చరిత్ర గా అందిస్తామని తెలియచేస్తున్నాంఅనిఅన్నారు. దండోరా ఉద్యమంలో అసువులు బాసిన అమరుల అందరికీ వినమ్రంగా జోహార్లుఅర్పిస్తున్నాం అని తెలియజేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుఅయినాఅసెంబ్లీ తీర్మానం అయినా మందకృష్ణమాదిగ నాయకత్వంలో మాదిగ జాతి జరిపిన సుధీర్ఘ ఉద్యమ పోరాట ఫలితం, అమరుల త్యాగఫలితమే అని తెలియచేస్తున్నాం. సామాజిక స్పూర్తి కలిగిన మాదిగ జాతి రిజర్వేషన్ లలో ఎక్కువ వాటా కోరుకోదని,తక్కువఇస్తేఊరుకోదనిగుర్తుచేస్తున్నాం. శనివారం రోజున బాన్సువాడ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మాదిగ అమరుల సంస్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమంలోకామారెడ్డిజిల్లాపర్యవేక్షకులు మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ, గరగల్ల బాలరాజు,ఎమ్మెస్ ఎఫ్ నాయకులు మెక్క సాయి, జర్నలిస్ట్ నాయకులు కాదెపురం గంగారం,



పోచీరం, హనుమాన్లు, మహేష్, రమేష్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు డాకయ్య, దొబ్బల గంగారం, మేస్త్రి హనుమాన్లు, బోర్లం సాయిలు, మోహన్, అంబిలిపూర్ రాజు, తదితరులు, పాల్గొన్నారు.

## తుంగతుర్తి గర్ల్స్ హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

### విద్యార్థులు ఉపాధ్యాయులైన వేల

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



తుంగతుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినిలు తమ తమ విధులను నిర్వహిస్తూ ఆనందో త్సవాల తో టీచర్స్ డె ను జరుపుకున్నారు. పిల్లలు హెచ్ఎం గా హారిక, డీఈఓ గా పోతరాజు జెస్విక, కలెక్టర్ గా తప్పెట్ల మానస, టీచర్స్ గా పోతరాజు సహజ, తడకమళ్ళ రిషిత, కటకం కావ్య శ్రీ, పల్లవి, కృష్ణవేణి, ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం టీచర్స్, హెచ్ఎం కవిత, పి ఈ టి చింతకుంట్ల అంబేద్కర్, కృష్ణయ్య పిట్టల కృష్ణయ్య, సురేష్, రుక్మిణి, విఘ్నేశ్వరి, పుష్పలత, చంద్రకళ, రాజేశ్వరి, తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ కరపత్రం ఆవిష్కరణ..

**తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త**



9న హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జబిషన్ గ్రౌండ్ లో జరిగే అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ తిరుమలగిరి మండల కేంద్రంలో స్థానిక క్రాస్ రోడ్ నందు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి సంఘం తుంగతుర్తి నియోజక వర్గం కన్వీనర్ వంగరి బ్రహ్మం నేతృత్వం లో కరపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు హాజరై పద్మశాలియులు మండల పరిధిలోనుంచి పెద్ద సంఖ్యలో హాజరై మన బలం ప్రభుత్వాలకు చూపించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో మన వాట పొంది రాజ్యాధికారం కోసం ఒత్తిడి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు చింతకింది మురళీ,ప్రధాన కార్యదర్శి మహేశ్వరం అభిలాష్,ఉపాధ్యక్షులు ఎలె అంజయ్య, కోశాధికారి గజ్జెల ఉపేందర్, జిల్లా, మండల పద్మశాలి సంఘం నాయకులు నాయకులు గంజి ప్రవీణ్ కుమార్, చింతకింది సోమనారయాణ, దుస్స రామ్మూర్తి, వంగరి సోమ కృష్ణ, వంగరి సోమయ్య,మద్దూరి ఉమేష్, వీరబత్తిని మల్లయ్య, మంచే అంబదాస్,రాపోలు కొండయ్య,మద్దూరి కృష్ణ మూర్తి, ఎంగందుల రవి,మద్దూరి వెంకన్న,గడదాసు చంద్రమౌళి మూడ వెంకన్న, దుస్స వేణుగోపాల్,సుంకి వీరాస్వామి,వంగరి వెంకన్న,అమృతం రాజు,వంగరి ఉపేందర్, వెంగలి మధు,మద్దూరి శేఖర్,వీరబత్తిని మురళీ,కోట రాములు,రాపోలు వెంకన్న,మద్దూరి రాములు, వంగరి కిషన్,వంగరి రమేష్,కస్తూరి కృష్ణ,అక్కల కొండయ్య,వంగరి పెద్ద సోమయ్య,మద్దూరి శంకరయ్య, కోమటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/2/2025 6:53 AM Page 7



# ప్రొఫెషనల్ కోర్సులలో విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త
- ఇందూరులో ఆకట్టుకున్న ఇన్ఫినిటీ భారత్ ఎక్స్పో
- వివిధ సంప్రదాయాల కట్టుబట్టలతో ర్యాంప్ వాక్ ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ






ఆసక్తి ఉన్న రంగాల్లో యువత ఎంచుకున్న ప్రొఫెషనల్ కోర్సు లకు తగినట్లుగా వారిని ఆ రంగంలో ప్రోత్సహించడం అభినందనీయమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. నిజామాబాద్ నగరంలోని కలెక్టరేట్ బైపాస్ రోడ్ లో ఉన్న ఇన్ఫినిటీ కాలేజ్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీ కళ్యాణం మండపంలో ఏర్పాటు చేసిన "భారత్ ఎక్స్పో" కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రపంచ దేశాల్లోనే భారత సంప్రదాయం కట్టు బొట్టు అందరికీ ఆదర్శనీయమ న్నారు. అయితే విద్యార్థులు ఆయా రంగాలను ఎంచు కొని విద్యనభ్యసిస్తుండగా వారికి తగినట్టుగా ఇన్ఫినిటీ కాలేజ్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ వారి అభిరుచుల మేరకు ఆ విద్యను అందించేందుకు చేస్తున్న కృషి హర్షణీ యమన్నారు. అందుకు తగినట్టుగా భవిష్యత్తులో ఈ ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో వారు ఏ విధంగా నిలదొక్కుకుంటారో స్థానికంగానే వారికి తెలియజేసే విధంగా ఇలాంటి ర్యాంప్ వేదికను ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారు అభ్యసించిన విద్యకు సార్థకత లభించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలతో ఫ్యాషన్ డిజైనింగ్ పై యువతకు మరింత మక్కువ పెరిగి ఆ కోర్సులను అభ్యసించి ఆ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ద్వితీయ శ్రేణి నగరాల్లో ఫ్యాషన్ డిజైనింగ్, హెూటల్ మేనేజ్మెంట్ లాంటి కోర్సులు తీసుకురావడం పట్ల యాజ మాన్యాన్ని అభినందించారు.ఇందులో భాగంగా యావత్ భారత దేశంలోని అన్ని రాష్ట్రాల సాంప్రదాయాలకు సంబం ధించిన కట్టు బట్టలతో ఈ ఫ్యాషన్ డిజైనింగ్ ర్యాంప్ వాక్ ఆహుతులను అలరించింది.ఇన్ఫినిటీ కాలేజ్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజ్ చైర్మన్ రత్నాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నీతు కిరణ్, మాజీ జడ్పీ చైర్మన్ విట్టల్ రావు, బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, ఇన్ఫినిటీ మేనేజ్మెంట్ నిర్వాహకులు రజిత రాణి తదితరులు పాల్గొన్నారు.

# పాన్ మసాలా, గుట్కా సారా నిషేధంపై కళా ప్రదర్శన

తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త



జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ కళాబృందం చే పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా సారా నిషేధం పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు,గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు,మాగి శంకర్,పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల,సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం వాటిల్లిన ముగ్గురు బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో భాను ప్రకాష్, ఎం పి ఓ మహబూబ్, ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బీర్కూరు మండలం అధ్యక్షుడు విజయ్ కుమార్, మేకల విట్టల్, శ్రీకాంత్, కిరణ్, తదితరులు, పాల్గొన్నారు.

# నేటి నుండి నాలుగో తేదీ వరకు శ్రీ కోట దుర్గమ్మ ఆలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయం రెండవ వార్షికోత్సవాన్ని రెండవ తేదీ శనివారం నుండి నాలుగో తేదీ సోమవారం వరకు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం లు శనివారం ఒక సంయుక్త ప్రకటన పేర్కొన్నారు. 108 కళాశాల తో అభిషేకం, చండీ హెూమం, జంట నాగ ప్రతిష్ట మహెూత్సవం చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే వార్షికోత్సవంలో అమ్మ స్వాములు, అయ్యా స్వాములు, అమ్మవారి భక్తులు, భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

# వ్యవసాయ కూలీలు ముందు బాగాన ఉండాలి




టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

ప్రజాస్వామిక, సెక్యులర్, పెడలరిజం, రక్షణ ఉద్యమంలో వ్యవసాయ కూలీలు ముందు భాగాన ఉండాలని ఏ.ఐ.పి.కే.ఎం.ఎస్ తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ అన్నారు. దేశంలో నరేంద్ర మోడి బిజెపి, ఆర్ఎస్ఎస్ మూడవ ప్రభుత్వం దూకుడు గా కమ్యునల్ పాసిస్ట్ విధానాలను అమలు చేస్తు హిందు యేతర పార్టీలను,ఇతర పక్షాల ను లేకుండా చేసే అప్రజా స్వామ్య విధానాల తో దాడులు చేస్తుందని ఏఐపికేఎంఎస్ తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి,రామకృష్ణ దుయ్యబట్టారు. శుక్రవారం నాడు డిల్లీలో సీపీఐ (యం ఎల్) మాస్ లైన్ జాతీయ స్థాయిలో సదస్సు లో ఆయన మాట్లాడుతూ ... ప్రజల కనీస అవసరాల గురించి ఉపాది, కల్పించడం లో పూర్తి గా విఫలం అయ్యిందని అన్నారు. దేశంలో సుమారు 15 కోట్ల పేదలు వ్యవసాయ కూలీలు పని లేక గ్రామాలు వదిలి పట్టణాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాలలో తిండి లేక భిక్ష గాళ్ళు గా జీవిస్తున్నారన్నారు. ఇంతటి దుర్భిక్షం లో ఉన్న ప్రజల బతుకులు మారడానికి దారి కనబడని వారిని కుంభ మేళలో మునిగితే సమస్యలు పోతాయని బీజేపి మోసపూరిత ప్రచారంలో భాగంగానే నిన్నటి ప్రయగ్ రాజ్ త్రివేణి సంగమంలో 50కోట్ల ప్రజలు నిట మునిగారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన కనీస ప్రజా స్వామ్యం, లౌకిక వాదం లేకుండ చేస్తున్న ఆర్ఎస్ఎస్ , బీజేపి ల కాంబినేషన్ పాశిస్ట్ రాజ్యం కులదోయడం తక్షణ కర్త్యంగా భావించాలని సిపిఐఎల్ మాస్ లైన్ కార్యక్రమం లో వ్యవసాయ కూలీలు ముందు భాగాన ఉ0డి డిపోరాడాలని ఆయన పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నేతలు ప్రకాష్ సురేష్ కిషోర్ వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేరూ సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్కు వినతిపత్రం సమర్పణ..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



టైలర్స్ డే పురస్కరించుకొని బాన్సువాడ మేరు సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారి డి ఏ ఓ. పడాల విజయ్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మే రు సంఘం అధ్యక్షులు హనుమాన్లు మాట్లాడుతూ.మే రు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 50 సంవత్సరాలు నిండిన వారికి 3 నెలసరి పింఛన్ సౌకర్యం కల్పించాలని. మే రు వృత్తి దర్జీ కార్మికులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలి. మే రు కులవృత్తి చేసుకునే వారికి అధునాతమైన యంత్రాలు జూకి పై ఉచిత శిక్షణ ఇప్పించి గుర్తింపు కార్డు సర్టిఫికెట్లు ఇప్పించాలని. మే రు కులవృత్తి చేసుకునే ప్రతి ఒక్కరికి పది లక్షల రూపాయలు రుణం నేరుగా ఇప్పించి 80 శాతం సబ్సిడీతో ఉపాధి కల్పించాలని. మే రు కులవృత్తి చేసుకునే వారికి పని కల్పించుటకు ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ హాస్టల్ మరియు తదితర ప్రభుత్వ శాఖల వారి యూనిఫాం కు ట్టించే పనిని స్థానిక మేలు కులస్తుల సంఘాల వారికి మాత్రమే కల్పించాలని. మే రు ఫెడరేషన్ ఏర్పాటు చేసి తక్షణమే 100 కోట్ల రూపాయలతో ప్రతి సంవత్సరం బడ్జెట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం అధ్యక్షుడు విటూరి హనుమాన్లు. ఉపాధ్యక్షుడు పెండ్యాల భాస్కర్.కొట్టురి మహేష్. అంబిక సురేష్. మా జీ అధ్యక్షులు కొత్తకొండ దేవదాస్.మండల కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్. జిల్లా ఉపాధ్యక్షులు శీలం కోటి మహేష్. కార్యవర్గ సభ్యులు శిలామికోటి నందు కుమార్. శీలం కోటి సంతోష్. కోనాపూర్ వెంకటి. గంగాధర్ తదితరులు, పాల్గొన్నారు.

# ప్యాడ్లు, పెన్నులతో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుడు పెంటయ్య

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని గౌరారం కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరిసింది. వారి విద్యా ప్రయాణానికి చేయూతనందిస్తూ ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య, ఎంఈఓ శ్రీహరి ఆధ్వర్యంలో 19 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. "సమయపాలనతో చదవండి, ప్రతి సబ్జెక్టుపై శ్రద్ధ వహించండి. క్రమశిక్షణతో మెలిగి, పదో తరగతి పరీక్షల్లో మండలంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించండి" అని ప్రధానోపాధ్యాయులు రాములు ప్రోత్సహించారు.మాజీ ఎంపీటీసీ సభ్యులు అంజయ్య మాట్లాడుతూ, "ప్రతిరోజు పాఠశాలకు తప్పకుండా హాజరవ్వండి. సమయాన్ని సద్వినియోగం చేసుకోండి" అని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం, ఉమాకాంత్, బాపూరావు, స్థానిక నాయకులు సత్యం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సంఘటన విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు దోహదపడింది.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ బాన్సువాడ డివిజన్ కమిటీ నూతన కార్యవర్గం ఎంపిక..


టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ నూతన కార్యవర్గాన్ని శనివారం బాన్సువాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో అందరి ఆమోదం మేరకు ఏకగ్రీవంగా ఎంపిక చేసుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా దోబ్బల గంగాధర్, ఉపాధ్యక్షులుగా ఎడ్ల మహేష్ కుమార్, డప్పు రమేష్, మురగల్ల సాయిలు, ప్రధాన కార్యదర్శిగా జోగోల్ల మోహన్, సహాయ కార్యదర్శు లుగా అన్నారం లక్ష్మణ్, ముక్క గళ్ళ విట్టల్ ,కాదులాపూర్ గోవింద్, తాడుకోలు హనుమాన్లు, తిరుమల పూర్ రవి, దేశాయిపేట్ గరుగల రాములు, కోశాధికారిగా రాచకొండ కుమారులను ఏకాగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, సీనియర్ నాయకులు గరుగళ్ళ బాలరాజు, కాదేపురం గంగారం, ఎర్రవటి పోచీరం, మారు శెట్టి హనుమాన్లు, మెక్కా సాయి, కొక్కొండ డాకయ్య ,మోచి గణేష్, అంబిలిపూర్ రాజు, ఎడ్ల గంగారం, మెక్కా శివరాజ్, తో పాటు తదితరులు, పాల్గొన్నారు.

# బారాస పార్టీ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని బారాస పార్టీ కార్యాలయం ఆవరణలో శనివారం బారసా క్యాలెండర్, డైరీని బారాస నియోజకవర్గ నాయకులు, బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారసా కార్యకర్తలు, నాయకులు, అధైర్య పడకుండా ముందుండి గ్రామీణ స్థాయిలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ, ప్రజలకు దగ్గర అయ్యేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలలో బారాసకు ఆదరణ తగ్గలేదని గుర్తు చేశారు. భవిష్యత్తులో బారాస కు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ బారాస నాయకులు మోచి గణేష్, రమేష్ యాదవ్, శివకుమార్ సూరి, చాకలి సాయిలు, చాకలి మహేష్, ఎర్రవటి సాయిబాబా, గౌస్, తోపాటు నియోజకవర్గం లోని మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# హిమపాతం దుర్ఘటనలో నలుగురి మృతి

ఉత్తరాఖండ్లో భారీ ఎత్తున మంచు పెళ్లలు విరిగిపడిన ప్రమాదంలో మంచుకింద కూరుకుపోయిన 50 మందిని రక్షించారు. ఉత్తరాఖండ్ చమోలీ జిల్లాలో ఎత్తు ప్రదేశంలో మన గ్రామం వద్ద బదరీనాథ్ వెళ్లే మార్గంలోని సరిహద్దు రోడ్ల సంస్థ శిబిరంపై పెద్దఎత్తున మంచు పెళ్లలు విరుచుకుపడ్డాయి. మంచులో కూరుకుపోయిన నలుగురు చనిపోయారు. మరో ఐదుగ ఁరు కార్మికులకోసం గాలిస్తున్నారు. ప్రమాదం వార్త తెలియగానే ఏకంగా ఆరు హిలికాప్టర్లను రంగంలోకి దించారు. భారత సేన్యం వైమానికదళానికి చెందిన మూడు హెలికాప్టర్లు, ఐఎంఎఫ్ కు చెందిన రెండు హెలికాప్టర్లు, ఆర్మీ అద్దెకు తీసుకున్న మరో హెలికాప్టర్ సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాయి. శుక్రవారం తెల్లవారు జామున 5–6 గంటల మధ్య ఈ ప్రమాదం జరిగింది.దీంతో 8 కంటైనర్లు, ఓ షెడ్ లో ఉన్న 55 మంది కార్మికులు మంచులో కూరుకుపోయారు. శుక్రవారం రాత్రి కల్లా 33 మందిని రక్షించారు. మొత్తం మీద ఇప్పటివరకూ 50 మందిని రక్షించారు.

# విద్యార్థులలో నైపుణ్యతను మెరుగుపరచుకోవడానికి సైన్స్ ఫెయిర్ లు దోహదం

జగద్గిరిగుట్ట సిఐ నరసింహ

టైమ్స్ ఆఫ్ వార్త –కూకట్ పల్లి



విద్యార్థినీ, విద్యార్థులలో నైపుణ్యతను మెరుగుపరచుకోవడానికి సైన్స్ ఫెయిర్ లు దోహదం చేస్తాయని జగద్గిరిగుట్ట సిఐ నరసింహ అన్నారు. శనివారం కూకట్ పల్లి శుభోదయ కాలనీ ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ కు జగద్గిరిగుట్ట సిఐ నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొని సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థుల చే ఏర్పాటు చేసిన ప్రదర్శను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ లు విద్యార్థుల లో నైపుణ్యం పెరగడానికి దొహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (02-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/2/2025 6:53 AM Page 8



## 25వ సారి రక్తదానం చేయడం అభినందనీయం



### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూరు

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న నర్సింగరావు (78) ఓ నెగిటివ్ రక్తం అవసరం, వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించారు. భిక్కనూర్ మండలం లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డి మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 25 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ప్రపంచంలో డబ్బుతో కొనలేనిది, డబ్బుతో పొందలేనిది కేవలం రక్తం మాత్రమేనని, ఎంత డబ్బు ఉన్నా సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తదానానికి ముందుకు వస్తూ, ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేస్తున్న బద్దం నిశాంత్ రెడ్డికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

# ఎనిమిది మంది ఆనవాళ్ల గుర్తింపు..!

మొదటి పేజీ తరువాయి)..

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కొలిక్కి వచ్చింది. గత శనివారం ఉదయం 8.30 గంటలకు జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది సొరంగంలో చిక్కుకున్నారు. ఎన్‌డీఆర్ఎఫ్, సౌత్‌సంటర్ రైల్వే, ఆర్మీ, హైడ్రా, ర్యాట్ మైనర్స్, ఎల్‌అండ్‌టీ, నవయుగ, అమెరికా రాబిన్ కంపెనీల బృందాలు షిఫ్టులలో సుమారు 300 మందికిపైగా తీవ్రంగా శ్రమించి ఆపరేషన్ చేపట్టారు. 14 కిలోమీటర్ల సొరంగంలో రెస్క్యూ టీంలు 13.50 కిలోమీటర్ల వరకు పోయాయి. ఆ తర్వాత నల్లమల గుట్టల నుంచి వచ్చే నీరు, మట్టి పేరుకుపోవడంతో మరో అర కిలోమీటరు ముందుకు పోవడం కష్టంగా మారింది. అక్కడే 9.2 మీటర్ల వెడల్పు ఉన్న టన్నెల్‌లో ఐదున్నర అడుగుల ఎత్తులో బురద, మట్టి పేరుకున్నది. టీబీఎం మిషన్‌తో గ్యాస్ కట్టర్లతో తునకలు చేసి పైపులతోపాటు ఇతర సామగ్రిని బయటకు పంపారు. అయితే శుక్ర, శనివారం సాయంత్రానికి జీపీఆర్ మిషన్ పరికరంతో స్కానింగ్ చేయగా.. ఘటనా స్థలంలో ఎన్‌జీఆర్ఐ నిపుణులు డీ కోడ్ చేశారు. రేడియో తరంగాల ద్వారా భూగర్భంలోని వస్తువుల అవశేషాలను ఇది గుర్తించింది. టీబీఎంతోపాటు ఇతర ప్రదేశాల్లో మనిషి ఆనవాళ్లు కనిపించినట్టు సహాయక బృందాలు తెలిపాయి.
సొరంగం చివర మిషన్ ఉన్న ప్రాంతంలో నీరు ఉబికి వస్తోంది.



దీంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. అయినా సిబ్బంది శ్రమటోడ్చి బురదను తీస్తూ.. నీటిని బయటకు పంపిస్తూ కార్మికులను బయటకు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. అయితే, 14 కిలోమీటర్ల సొరంగంలో ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకోవడమే సాహసం అని చెప్పొచ్చు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించడం పట్ల ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. అయితే, గల్లంతైన వారిలో గుర్తించిన నలుగురిని ఆదివారం బయటకు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచారు. మరో నలుగురిని ఆదివారం రాత్రి లేదా సోమవారానికి బయటకు తీసుకొస్తామని అంటున్నారు. ఇందులో అందరూ చనిపోయి ఉంటారని అంటున్నారు. అధికారికంగా బయటకు చెప్పకున్నా.. అనధికారికంగా బాధిత కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేసినట్టు తెలుస్తోంది. టన్నెల్ బయట కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి.
సొరంగంలో చిక్కుకున్న కార్మికుల వివరాలు
ఉత్తరప్రదేశ్‌కు చెందిన పీఇ మనోజ్‌కుమార్(50). ఇతను 16 ఏండ్లుగా వివిధ ప్రదేశాల్లో సొరంగం పనులు చేశారు. అదే రాష్ట్రానికి చెందిన ఎఫ్ఇ శ్రీనివాస్(40) వీరు సొరంగం పనుల్లో నిష్ణాతులు. వీరు సొరంగం పనుల్లో ఇంజినీయర్లుగా పనిచేస్తున్నారు. జార[illegible]ండ్‌కు చెందిన సందీప్ సాహు, జటాక్స్ సంతోష్ సాహు, అనూజ్‌సాహు, సన్నీ సింగ్, గురుప్రీత్ సింగ్ (మరొకరి పేరు తెలియాల్సి ఉంది) ప్రమాదంలో చిక్కుకుని బురదలో కూరుకుపోయారు.

## పారిశుధ్య పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలో పారిశుధ్య పనులను శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో పారిశుద్ధ కార్మికులు చేస్తున్న పనులను పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందజేశారు. ఆయన వెంట ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, పట్టణ గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, సిబ్బంది ఉన్నారు

## రాజ్యాధికార సేవ సమితి జిల్లా అధ్యక్షురాలిగా దేవరలక్ష్మి నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్






బిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన దేవర లక్ష్మి రాజాధికార సేవా సమితి జిల్లా అధ్యక్షురాలిగా నియమిస్తూ నియామక పత్రాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాస రాజేశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ చట్టబద్ధత చేయాలని. రాష్ట్రంలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ అధ్యక్షురాలు భారతి తదితరులున్నారు.

## ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు..

### ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు.రేపటి నుంచి ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మసీదుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరుతూ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం, సోదరులు పెద్ద ఎత్తున శనివారం బాలనగర్ పార్టీ కార్యాలయంలో రమేష్ ని కలిశారు.ఈ సందర్భంగా రమేష్ గారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో మసీదుల వద్ద అవసరమైన విద్యుత్తు,తాగునీరు రహదారులు, పారిశుద్ధ్యం వంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగనివ్వబోమన్నారు ప్రభుత్వ సహాయంతో పూర్తి స్థాయిలో అన్నిసౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి , బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులున్నారు.

## 'ప్రశాంతంగా పరీక్షలను రాయండి' ఎలాంటి ఒత్తిడిలకు లోను కావద్దు

### కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాద్ లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం పలు సూచనలు చేశారు. వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి బస్సుల ద్వారా, ఆటోల ద్వారా పరీక్షా కేంద్రాలకు చేరుకునే విద్యార్థులు, అలాగే వివిధ హాస్టల్ ల నుండి వచ్చే విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకోవాలని, 8:30 కి పరీక్ష కేంద్రంలోనికి చేరుకోవాల్సి ఉంటుంది. కాబట్టి విద్యార్థులు సమయపాలన పాటించాలని, పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, తేలికపాటి ఆహార పదార్థాలను ద్రవాలను తీసుకోవాలని, తల్లిదండ్రులు తమ తమ పిల్లలను వీలైనంతవరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునే బాధ్యతను తీసుకోవాలని కోరారు. జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసిన విద్యార్థులందరికీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ల సంఘం నుండి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాలకు చెందిన 15 మంది విద్యార్థు లు మలబార్ గోల్డ్ ట్రస్ట్ వారి నుండి ఉపకార వేతనాలను పొందినందులకు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు..

## జేఎన్టీయూహెచ్‌లో మెగా జాబ్ ఫెయిర్ విజయవంతం...

### జాబ్ ఫెయిర్‌ను ప్రారంభించిన జేఎన్ టియూ హెచ్ వైస్-చాన్స్‌లర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి

### ముఖ్య అతిధిగా ఏంపి ఈటెల రాజేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదరాబాద్, జేఎన్టీయూహెచ్, కేపీహెచ్‌బీ కాలనీ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జె ఎన్ టి యూ హెచ్ ), నిపుణ (ని పుణ ) & సేవా ఇంటర్నేషనల్ (ఎస్ ఈ డబ్ల్యూ ఏ ఇంటర్నేషనల్ ) సహకారంతో మెగా జాబ్ ఫెయిర్ ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించగా, 100ం ప్రముఖ కంపెనీలు 20,000ం ఉద్యోగ అవకాశా లు అందుబాటులో ఉంచాయి. జాబ్ ఫెయిర్‌ను జేఎన్ టియూ హెచ్ వైస్-చాన్స్‌లర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, ఈటెల రాజేందర్ ప్రారంభించారు. కంపెనీ ప్రతినిధులతో పాటు అభ్యర్థులతో మాట్లాడి, ఇండస్ట్రీ-అకాడమియా భాగస్వామ్యం ద్వారా ఉద్యోగ అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. జాబ్ ఫెయిర్‌లో పాల్గొన్న ప్రముఖ పరిశ్రమలు..ప్రముఖ కంపెనీలు కాగానిజాంట్ , టెక్ మహీంద్రా , ఎల్ &టి , ఇన్ఫోమాటిక్స్ సహా పలు రంగాలకు చెందిన సంస్థలు ఈ జాబ్ ఫెయిర్‌లో పాల్గొన్నారు. కొంతమంది అభ్యర్థులు ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు పొందగా, మరికొందరు కంపెనీల అవసరాలకు అనుగుణంగా తదుపరి నియామక ప్రక్రియకు ఎంపికయ్యారు.20ం ఐటీ/ఐటీఈఎస్ కంపెనీలు,10ం ఫార్మా కంపెనీలు,30ం కోర్ ఇంజినీరింగ్ కంపెనీలు, 40ం బ్యాంకింగ్, రిటైల్, ఎఫ్ఎంసీజీ, మేనేజ్‌మెంట్ కంపెనీలుఈ జాబ్ ఫెయిర్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంటెక్, గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్, నర్సింగ్ ఫార్మసీ విద్యార్థులు (2016-2025 బ్యాచ్) అర్హత సాధించారు.ఉద్యోగార్దుల నుండి విశేష స్పందనవేలాది మంది అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో సునాయాసం గా పాల్గొని, ఉద్యోగ అవకాశాలు పొందారు.ఉద్యోగావకాశాలు నైపుణ్యాభివృద్ధిపై జేఎన్టీయూహెచ్ ప్రత్యేక దృష్టిఈ సందర్భంగా వైస్-చాన్స్‌లర్ ప్రొఫెసర్ టి. కిశన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగ అవకాశాలను పెంపొందించడంలో, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడంలో జేఎన్టీయూహెచ్ కట్టుబడి ఉందని తెలిపారు. యువత &విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా. కె. విజయకుమార్ రెడ్డి - యూనివర్సిటీ రెక్టర్,డా. కె. వెంకటేశ్వరరావు రిజిస్ట్రార్, డా. ఎ. రాజిని యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ డైరెక్టర్, డా. జె. సురేష్ కుమార్ - డిప్యూటీ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు..

## రాందేవ్ రావులో ఉచిత మెగా డెర్మాటలజీ ఈ ఎన్‌టీ క్యాంప్

### ఆదివారం ఉదయం 9 నుంచి 2 గంట వరకు

### హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి రాందేవ్ రావు ఆసుపత్రి లో ఉచిత డెర్మాటలజీ ఈ ఎన్ టీ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు ఓ ప్రకటన లో తెలిపారు. వచ్చే నెల 2 వ తేదీ ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు క్యాంప్ జరుగుతుందన్నారు. ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు మూసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వస, అలర్జీలకు వైద్య పరీక్షలు చేశారనన్నారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్. ఏస్ . శ్వేత డాక్టర్ డి లావణ్య లు ఏ వైద్య శిభిరాన్ని పర్యవేక్షణ చేస్తారన్నారు. డాక్టర్ల సలహామేరకు అవసరమైన వారి కు సిటి స్కాన్ రూ. 1000, ఎంఆర్ఐ 2000 లకే చేస్తామన్నారు. అదేవిధంగా మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పేను కొరకడం, గోరు చుట్టు ఇన్ఫెక్షన్ లకు కు కూడా పరీక్షలు చేయనున్నామన్నారు. వీటిని డాక్టర్ సి. స్వాతి డాక్టర్. కె. శ్రీహర్ష లు పర్యవేక్షిస్తారన్నారు. డాక్టర్ల సలహామేరకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పి టీ ఏ, ఐ ఎం పి, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. వినికిడి పరికరాలు మీద ప్రత్యేక డిఎం క్యాంప్ ఉంటుందని డాక్టర్ యోబు తెలియజేశారు. ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ డైరెక్టర్ .విక్రందేవ్ రావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు.

## గుండెపోటుతో మరణించిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



బొల్లారం మున్సిపల్ పరిధిలోని "శ్రీ శక్తి ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్"కంపెనీలో గత కొన్ని సంవత్సరాలుగా కృష్ణారావు అనే కార్మికుడు పని చేశారు. కార్మికుడు కృష్ణా రావు కంపెనీలో పనిచేస్తుండగా ప్రమాదశవత్తు గుండెపోటు రావడం తో అక్కడి కంపెనీ యజమాన్యం దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లగా అతను చనిపోయాడని డాక్టర్లు నిర్ధారించడం జరిగింది.. కృష్ణారావు కుటుంబ సభ్యులు షాక్ గురై అతని భార్య పిల్లలు కుటుంబ సభ్యులందరూ బాధపడడం జరిగింది.. కంపెనీ యాజమాన్యం కృష్ణారావు అనే కార్మికునీ కుటుంబానికి తగ్గిన న్యాయం చేయకపోవడంతో, కార్మికులకు ఎవరైతే న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్,కు స్థానికంగా ఉన్న నాయకులను ఆశ్రయించడం జరిగింది.. వెంటనే స్పందించిన రవి సింగ్, స్థానిక బిజెపి నాయకుడు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మాజీ చైర్మన్ నవీన్ రెడ్డి, తో కలిసి మేనేజ్ మెంట్ తో మాట్లాడి చనిపోయిన కార్మికుని కుటుంబానికి తగిన న్యాయం జరగాలని వాళ్ళ కుటుంబ సభ్యులకు నష్టపరిహారం ఇప్పించాలని పలుమార్లు యజమాన్యంతో చర్చించి, 9.00000/- లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది.. మరణించిన కార్మికుడు కృష్ణారావు కుటుంబ సభ్యులు మాకు న్యాయం చేసిన మీ పెద్దలందరికీ మా కుటుంబ సభ్యుల తరఫున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## నీళ్లు పాతాళానికి.. నిధులు ఢిల్లీకి నియామకాలు గాలికి

మొదటి పేజీ తరువాయి)..

ద్వారా పంట దిగుబడి పెంచామని, లక్షలాది ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలకు కేసీఆర్ సంపూర్ణ న్యాయం చేశారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ మీద కోపంతో సాగునీరు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని ధ్వజమెత్తారు. ఉప ఎన్నికలు రాబోతున్నయ్ : అతి త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు. దీనికి బీఆర్ఎస్ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. మంచి మైక్ లో చెప్పాలి..చెడు చెవిలో చెప్పాలి అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, మంచి చెప్పడానికి రేవంత్ రెడ్డి చేసిన ఒక్క మంచి పని లేదన్నారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే చెవిలో రక్తాలు కారుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినా చెప్పుకోవడానికి ఒక్క మంచి పని కూడా లేదంటే ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో విధ్వంసం : బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ని పక్కన పెట్టుకొని బ్యాగులు మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే, ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్ భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకుపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు. కేసీఆర్ హయాంలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో విధ్వంసం, అరాచకాలతో కుప్పకూలిందన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999